# నిజం చెప్తుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | గురువారం | 5-12-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 301 | పేజీలు: 4 | వెల: రూ.1/-


### లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

దేశీయ స్టాక్ మార్కెట్లు ఈరోజు లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల సానుకూలతలు మన మార్కెట్లపై సానుకూల ప్రభావాన్ని చూపించాయి. ఈరోజు ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 110 పాయింట్లు లాభపడి 80,956 వద్ద ముగిసింది. నిఫ్టీ 10 పాయింట్లు పెరిగి 24,467 వద్ద స్థిరపడింది. .

### చలికాలంలో పెరుగు తినొచ్చా

పెరుగు మన శరీరానికి ఎంతో మంచిది. ఎన్నో అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు పెరుగు నుంచి అందుతాయి. వేసవి కాలంలో చాలా మంది పెరుగును తీసుకుంటూ ఉంటారు. చలికాలం రాగానే జలుబు చేస్తుందనో, దగ్గు, శ్వాస సంబంధ సమస్యలకు కారణం అవుతుందనే భావనతో... చాలా మంది పెరుగును దూరం పెడతారు..

# సీఎం రేవంత్ రెడ్డితో గూగుల్ ప్రతినిధులు భేటీ

## జీఎస్ఈసీ సెంటర్ వల్ల ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్న సీఎం

### జీఎస్ఈసీ ఏర్పాటు నేపథ్యంలో కృతజ్ఞతలు తెలిపిన సీఎం
### ఐటీ సంస్థలకు హైదరాబాద్ కేంద్రంగా మారిందన్న రేవంత్ రెడ్డి

హైదరాబాద్,డిసెంబర్4,(నిజం చెపుతాం) తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో జుబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో గూగుల్ ప్రతినిధులు భేటీ అయ్యారు. గూగుల్ సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్ (జీఎస్ఈసీ) ఏర్పాటు కోసం తెలంగాణ ప్రభుత్వంతో గూగుల్ ఒప్పందం కుదుర్చుకుంది. ఈ నేపథ్యంలో ఆ సంస్థ సీఐవో రాయల్ హన్సెన్, అరిజిత్ సర్కార్, శ్రీనివాస్ రెడ్డికి సీఎం రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ... డిజిటల్ స్కిల్ డెవలప్‌మెంట్‌లో తెలంగాణ ముందు వరుసలో ఉందన్నారు. ఐటీ సంస్థలకు హైదరాబాద్ కేంద్రంగా మారిందన్నారు. గూగుల్ సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్ ఏర్పాటు వల్ల ప్రపంచవ్యాప్తంగా ఎదురవుతున్న సైబర్ సమస్యలపై హైదరాబాద్ కేంద్రంగా పరిష్కారం లభిస్తుందన్నారు.గూగుల్, మైక్రోసాఫ్ట్, యాపిల్, అమెజాన్, మెటా సంస్థలు హైదరాబాద్‌లో ప్రధాన కార్యాలయాలను ఏర్పాటు చేశాయన్నారు. ప్రముఖ ఐటీ కంపెనీలు హైదరాబాద్‌లో ఉన్నాయన్నారు. సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్ వల్ల హైదరాబాద్‌లో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు.





## ఇవి విజయోత్సవాలు కాదు..
# వికృత ఉత్సవాలు

- పిల్లలకు పురుగులన్నం పెట్టడం కాంగ్రెస్ దృష్టిలో విజయమన్న సంజయ్
- పిల్లల చావులు ఉత్సవమని మండిపాటు
- ఏడాది అరాచక పాలనే కాంగ్రెస్ విజయమా? అని ప్రశ్న

హైదరాబాద్,డిసెంబర్4,(నిజం చెపుతాం) ఏడాది పాలనలో ఏం సాధించారని కాంగ్రెస్ నేతలు విజయోత్సవాలు జరుపుకుంటున్నారని కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. ఎక్స్ వేదికగా ఆయన స్పందిస్తూ...' కాంగ్రెస్ పార్టీ దృష్టిలో.. పిల్లలకు పురుగులన్నం పెట్టడం విజయం. వారి చావులు ఉత్సవం. యువతకు ఉద్యోగాలివ్వకపోవడం విజయం. వారికి సంకెళ్లేయడం ఉత్సవం. రైతులను మోసం చేయడం విజయం. వారికి ఉరితాళ్లేయడం ఉత్సవం. ఆడబిడ్డలకు ఆగం చేయడం విజయం. వారి కన్నీళ్లు ఉత్సవం. ఇళ్లు ఇస్తామని మోసం చేయడం విజయం. ఉన్న ఇళ్లు కూల్చడం ఉత్సవం. రుణమాఫీ చేస్తామని మాట తప్పడం విజయం. అప్పులకు నోటీసులివ్వడం ఉత్సవం. ఏడాది అరాచక పాలనే కాంగ్రెస్ విజయమా? ప్రజల చావులు, గోసలే ఉత్సవమా? ఇవి విజయోత్సవాలు కాదు వికృత ఉత్సవాలు' అంటూ ట్వీట్ చేశారు.

## కేసీఆర్ సూచనలు ఇచ్చేందుకు
# ముందుకు రావడం లేదు...

- ఎకరాతో కోటి రూపాయలు ఎలా సంపాదించవచ్చో చెప్పాలని ఎద్దేవా
- మేం మంచి పనులు చేస్తుంటే ఆశీర్వదిస్తే ఏమవుతుందన్న సీఎం
- బీసీ కులగణనలో పాల్గొనని వారిని సమాజం బహిష్కరించాలని పిలుపు

హైదరాబాద్,డిసెంబర్4,(నిజం చెపుతాం) తన అనుభవంతో సూచనలు ఇచ్చేందుకు కేసీఆర్ ఎందుకు ముందుకు రావడం లేదని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా పెద్దపల్లిలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ... కేసీఆర్ గారూ! శాసన సభకు వచ్చి మీ అనుభవాల్ని తెలంగాణ ప్రజలకు పంచండి అంటూ సూచన చేశారు. ఒక ఎకరాతో కోటి రూపాయలు ఎలా సంపాదించవచ్చో ప్రజలకు తెలియజేయండని ఎద్దేవా చేశారు. ఆయన విద్య... ఆ రహస్యం ఏమిటో ఈ రోజుకూ అంతుచిక్కడం లేదన్నారు.పదేళ్లు అధికారంలో ఉన్నది బీఆర్ఎస్సేనని... మేం అధికారంలోకి వచ్చిన ఈ పది నెలల కాలంలోనే దిగిపోండని బీఆర్ఎస్ నేతలు మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజలు తమను ఐదేళ్లు పాలించాలని ఎన్నుకున్నారన్నారు. మేం మంచి పనులు చేస్తుంటే ఆశీర్వదించడానికి ఏమవుతుందన్నారు. తాము పెద్దపల్లికి బస్ డిపో ఇచ్చామన్నారు. రామగుండంకు విమానాశ్రయం కూడా తీసుకు వస్తామన్నారు..పదేళ్ల బీఆర్ఎస్ పాలనను.. ఏడాది కాంగ్రెస్ పాలనను పోల్చి చూడాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజాపాలనపై విపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. ప్రతిపక్షాల విషప్రచారాన్ని తిప్పికొట్టాలన్నారు. తెలంగాణ తెచ్చుకున్నది నీళ్లు, నిధులు, నియామకాల కోసమే అన్నారు. తాము అధికారంలోకి వచ్చిన ఏడాదిలో 55 వేల ఉద్యోగాలు ఇచ్చామని, మోదీ సీఎంగా, ప్రధానిగా ఒక ఏడాదిలో ఇన్ని ఉద్యోగాలు ఇచ్చారా? అని ప్రశ్నించారు.80 వేల పుస్తకాలు చదివిన



మేధావి కేసీఆర్ సభకు వచ్చి తన అనుభవాన్ని అందరికీ పంచాలన్నారు. బీసీ కులగణనలో కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు ఎందుకు పాల్గొనడం లేదని ప్రశ్నించారు. బీసీలకు వ్యతిరేకమైతే చెప్పాలని నిలదీశారు. ఒక మంచి పని కోసం ప్రభుత్వం ముందుకొచ్చినప్పుడు సహకరించాలన్నారు. బీసీ కులగణనలో పాల్గొనని వారిని సమాజం బహిష్కరించాలన్నారు.



## ఘనంగా నాగచైతన్య-శోభిత వివాహం..

### సినీ, రాజకీయ, క్రీడా రంగాలకు చెందిన ప్రముఖులు హాజరు

హైదరాబాద్,డిసెంబర్4,(నిజం చెపుతాం) సినీ నటుడు నాగచైతన్య, శోభిత ధూళిపాళ్ల వివాహబంధంతో ఒక్కటయ్యారు. హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోస్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక మండపంలో బుధవారం రాత్రి వీరి వివాహం ఘనంగా జరిగింది.హిందూ సంప్రదాయ పద్ధతిలో జరిగిన ఈ వివాహానికి పలువురు సినీ, రాజకీయ, క్రీడా రంగాలకు చెందిన ప్రముఖులు హాజరయ్యారు. అర్ధరాత్రి వరకు పెళ్లికి సంబంధించిన క్రతువులు జరగనున్నాయి.చైతన్య, శోభిత నిశ్చితార్థం ఆగస్ట్‌లో జరిగింది. శోభిత ధూళిపాళ్ల 2013లో ఫెమినా మిస్ ఇండియా టైటిల్ విన్నర్‌గా నిలిచారు. 2016లో సినీ రంగంలోకి ప్రవేశించారు. టాలీవుడ్, బాలీవుడ్‌తో పాటు హాలీవుడ్‌లోనూ నటిస్తున్నారు.




## మరో కీలక నిర్ణయం
# తీసుకున్న హైడ్రా

- ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించనున్న హైడ్రా
- వచ్చే ఏడాది నుంచి ప్రతీసోమవారం బుద్ధభవన్ లో ఫిర్యాదుల స్వీకరణ
- గడిచిన 40 ఏళ్లలో 45 శాతం చెరువులు ఆక్రమణలకు గురయ్యాయన్న రంగనాథ్

హైదరాబాద్,డిసెంబర్4,(నిజం చెపుతాం) హైడ్రా మరో కీలక నిర్ణయం తీసుకుంది.. ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణలో ప్రజలనూ భాగస్వాములు చేయాలని, వారి నుంచి ఫిర్యాదులు స్వీకరించాలని నిర్ణయించింది. ఇందుకోసం ప్రతీ సోమవారం హైడ్రా కార్యాలయంలో ఫిర్యాదుల స్వీకరణకు ఏర్పాట్లు చేయనున్నట్లు హైడ్రా చీఫ్ రంగనాథ్ తెలిపారు. వచ్చే ఏడాది నుంచి ప్రతీ సోమవారం బుద్ధభవన్ లో ఫిర్యాదులు స్వీకరించనున్నట్లు చెప్పారు. ప్రభుత్వ స్థలాలు, చెరువులు, నాలాలు, పార్కుల ఆక్రమణలకు సంబంధించి ఫిర్యాదు చేయాలని ప్రజలకు సూచించారు.గడిచిన 40 ఏళ్లలో హైదరాబాద్ లోని 45 శాతం చెరువులు ఆక్రమణలకు గురయ్యాయని రంగనాథ్ చెప్పారు. చెరువులతో పాటు వాటిలోకి నీటిని సరఫరా చేసే కాలువలు కూడా ఆక్రమించారని వివరించారు. చిన్నపాటి వర్షాలకే హైదరాబాద్ లోని పలు ఏరియాలు ముంపునకు గురవుతున్న విషయాన్ని ఆయన గుర్తుచేశారు. బయోడైవర్సిటీ లేక్ గా గుర్తింపు పొందిన అమీన్ పూర్ చెరువు కూడా కబ్జాలకు గురైందని పేర్కొన్నారు. చెరువుల ఆక్రమణలను గుర్తించేందుకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఇప్పటి వరకు చెరువులను ఆక్రమించి నిర్మించిన 200 కట్టడాలను నేలమట్టం చేసినట్లు రంగనాథ్ వివరించారు.

## ఢిల్లీ-యూపీ సరిహద్దు వద్ద రాహుల్‌గాంధీ,
# ప్రియాంకను అడ్డుకున్న పోలీసులు..

- హింసాత్మక ఘటనలతో అట్టుడికిన సంభాల్
- అక్కడికి వెళ్తుండగా అడ్డుకున్న పోలీసులు
- సీనియర్ పోలీసు అధికారితో రాహుల్ మాట్లాడినా ముందుకు వెళ్లేందుకు అనుమతి నిల్
- రోడ్డుపై బారికేడ్లు ఏర్పాటు చేసి ముందుకు కదలకుండా అడ్డుకున్న పోలీసులు
- బారికేడ్ల పైకెక్కి పెద్ద ఎత్తున నినాదాలు చేసిన కాంగ్రెస్ కార్యకర్తలు



ఢిల్లీ,డిసెంబర్4,నిజం చెపుతాం: హింసాత్మక ఘటనలతో అట్టుడుకుతున్న సంభాల్‌కు వెళ్లేందుకు ప్రయత్నించిన కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంకను ఘజియాబాద్-ఢిల్లీ సరిహద్దులో పోలీసులు అడ్డుకోవడంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. తమను అడ్డుకోవడంతో రాహుల్ వాహనం నుంచి కిందికి దిగి సీనియర్ పోలీసు అధికారితో మాట్లాడారు. అయినప్పటికీ వారు ముందుకు వెళ్లేందుకు ఆయన నిరాకరించారు. బారికేడ్లు ఏర్పాటు చేసిన పోలీసులు రోడ్డును బ్లాక్ చేయడంతో సరిహద్దు వద్ద భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. కాంగ్రెస్ కార్యకర్తలు బారికేడ్ల పైకి ఎక్కి పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఉదయం 10.15 గంటల సమయంలో ఢిల్లీలో బయలుదేరిన రాహుల్, ప్రియాంక 11 గంటలకు సరిహద్దుకు చేరుకున్నారు. ఆ తర్వాత వారి కాన్వాయ్ ముందుకు కదలలేదు. రోడ్డు బ్లాక్ చేయడంతో ఇరువైపుల పెద్ద ఎత్తున ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.కాంగ్రెస్ నేతలు ఇటువైపు రాకుండా అడ్డుకోవాలంటూ సంభాల్ అధికారులు ఇరుగుపొరుగు జిల్లా అధికార యంత్రాంగానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బులంద్‌షహర్, అమ్రోహా, ఘజియాబాద్, గౌతమ్ బుద్ధ నగర్ జిల్లాలకు సంభాల్ జిల్లా కలెక్టర్ లేఖ రాశారు. రాహుల్ గాంధీ కదలికలను దగ్గరుండి పర్యవేక్షించాలని కోరారు. మొఘలుల కాలం నాటి షాహి జమా మసీద్ సర్వే విషయంలో ఇటీవల సంభాల్‌లో హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నాయి. ఈ స్థలంలో గతంలో హరిహర ఆలయం ఉందంటూ పిటిషన్ దాఖలైంది.



## విధులను అడ్డగించి బెదిరించారంటూ కౌశిక్ రెడ్డిపై పోలీస్ అధికారి ఫిర్యాదు

- కేసు నమోదు చేసిన బంజారాహిల్స్ పోలీసులు
- బీఆర్ఎస్ ఎమ్మెల్యేతో పాటు మరో 20 మందిపై కేసు
- ఫిర్యాదును స్వీకరించాకే బయటకు వెళ్లాలని సీఐని డిమాండ్ చేసిన ఎమ్మెల్యే

హైదరాబాద్,డిసెంబర్4,(నిజం చెపుతాం) బీఆర్ఎస్ నేత, హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. బుధవారం మధ్యాహ్నం విధులను అడ్డగించి.. బెదిరించారని ఇన్స్‌పెక్టర్ రాఘవేంద్ర ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. కౌశిక్ రెడ్డితో పాటు మరో ఇరవై మందిపై కేసు నమోదైంది.తన ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నారని కౌశిక్ రెడ్డి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసేందుకు వెళ్లారు. ఆయన వచ్చే సమయానికి సీఐ బయటకు వెళ్తున్నారు. అయితే తన ఫిర్యాదును స్వీకరించిన తర్వాత వెళ్లాలని కౌశిక్ రెడ్డి పట్టుబట్టారు.

## విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీయాలి

ప్రిన్సిపల్ సుధాకర్

చౌటుప్పల్, డిసెంబర్ 4(నిజం చెపుతాం):



విద్యార్థులు తమలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీస్తే దేశ భవిష్యత్తుకు ఎంతో దోహదపడుతుందని మహాత్మ జ్యోతిబాపూలే ప్రిన్సిపాల్ సుధాకర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రజా విజయవత్సవాల కార్యక్రమంలో భాగంగా కొత్తగూడెం పరిధిలోని మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలలో ప్రిన్సిపల్ సుధాకర్ పర్యవేక్షణలో విద్యార్థులకు వ్యాసరచన,క్విజ్, చిత్రలేఖనం, ఉపన్యాసలతో పాటు పలు క్రీడా కార్యక్రమాలను నిర్వహించారు. క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ తన చేతుల మీదుగా బహుమతులను బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సుధాకర్ మాట్లాడుతూ... పాఠశాల స్థాయిలోనే విద్యార్థులు చదువుతోపాటు తమలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీస్తూ,అన్ని రంగాలపై అవగాహన పెంచుకుంటూ విజయపథంలో సాగిపోవాలని సూచించారు. అలాగే విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏటీపీ అనురాగిణి, హేమంత్ కుమార్, రవికుమార్, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన సుంకె ప్రసాద్



యాదగిరిగుట్ట, డిసెంబర్ 4 (నిజంచెపుతాం) యాదగిరిగుట్ట మండలం సాధువెల్లి గ్రామానికి చెందిన ఇంజ రాములు ఇటీవల అనారోగ్యంతో మరణించగా. వారి కుటుంబం సభ్యులను బుధవారం కాంగ్రెస్ నాయకుడు సుంకె ప్రసాద్ పరామర్శించి రూ.5000 ఆర్థిక సహాయం అందజేశారు. నాయకులు డొంకెన బాలరాజు గౌడ్,గణేష్, పాండు గౌడ్,శ్రీకాంత్ గౌడ్,కొంగరి నరహరి, కె.జ్ఞానేశ్వర్,గుజ్జుక రవి,కె.సిద్ధిరాజు,సంతోష్ రెడ్డి,సుధాకర్,వెంకట్ నర్స్,మల్లయ్య, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి బియ్యం అందజేసిన రాంజీ నాయక్ చౌహన్



రాజపేట,డిసెంబర్4(నిజంచెపుతాం) రాజపేట మండలంలోని పుట్టాగూడెం తండ గ్రామానికి చెందిన భూక్యా విఠల్ నాయక్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా. మంగళవారం వారి కుటుంబసభ్యులను కాంగ్రెస్ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు ముడావత్ రాంజీ నాయక్ చౌహాన్ పరామర్శించి 50 కిలోలబియ్యం అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాలోత్ విఠల్ నాయక్,గ్రామ శాఖ అధ్యక్షుడు నరసింహ నాయక్,రమేష్ నాయక్,చందు నాయక్,రవి నాయక్, శ్రీకాంత్ నాయక్, శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రేగొండ రాంబాబును పరామర్శించిన మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి



మోటకొండూరు: డిసెంబర్ 04(నిజం చెపుతాం)

మోటకొండూరు మండల పరిధిలోని అమ్మనబోలు గ్రామానికి చెందిన రేగొండ రాంబాబును మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి బుధవారం పరామర్శించారు. ఊపిరితిత్తుల్లో కణితి రావడంతో సికింద్రాబాద్ యశోద హాస్పిటల్ లో శాస్త్ర చికిత్స చేసుకొని విశ్రాంతి తీసుకుంటున్న రాంబాబును కలసి మాట్లాడి ధైర్యంగా ఉండాలని సూచించారు. వైద్య సేవలను అందిస్తున్న సర్జన్ డాక్టర్ మంజునాథ్ బలేను వివరాలు అడిగి తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాలని కోరారు. రాంబాబు ఊపిరితిత్తికి 19 సెంటీమీటర్ల కణితి ఉందని,అది క్యాన్సర్ కణితిగా గుర్తించి బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రిలో 4 సార్లు కిమోథెరపీ చేయించున్నాడు. కణితి తీవ్రత అధికం కావడంతో హుటాహుటిన యశోద హాస్పిటల్ కు రావడంతో ఆపరేషన్ చేసి కణితిని తొలగించామని వైద్యులు చెప్పారని మాజీ ప్రభుత్వ విప్ తెలిపారు. కణితిని బయాప్సీ పరీక్షకు పంపినట్లు,కంగారు పడాల్సిన అవసరం లేదని డాక్టర్ మంజునాథ్ బలే చెప్పారని తెలిపారు. అపరేషన్ తర్వాత అతని ఆరోగ్యం మెరుగైందని డాక్టర్ చెప్పారన్నారు. ఈ సందర్భంగా రాంబాబు అమ్మ,అక్క,భావ నాగరాజుతో ఇతర కుటుంబ సభ్యులకు ధైర్యంగా ఉండాలని సూచించారు.

## మిర్యాలగూడ నుంచి గ్రూప్ 4 అభ్యర్థుల బస్సుల ప్రారంభం




మిర్యాలగూడ డిసెంబర్ 4 (నిజం న్యూస్)

మిర్యాలగూడ: గ్రూప్ 4 ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులు నియామక పత్రాలను స్వీకరించడానికి కరీంనగర్, పెద్దపల్లికి ప్రత్యేక బస్సుల్లో బయలుదేరారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) జెండా ఊపి బస్సులను ప్రారంభించారు. అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలియజేసిన లక్ష్మారెడ్డి, తమ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో ముందుండి పనిచేస్తోందని పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రజా పాలన విజయోత్సవాల భాగంగా వేలాది ఉద్యోగాల భర్తీ జరగడం ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమని ఆయన అన్నారు. బస్సు సదుపాయాలను స్థానిక కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.

## బంగ్లాదేశ్ హిందువులకు సంఘీభావంగా నిరసన ర్యాలీ



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో డిసెంబర్ 04(నిజం చెపుతాం)

హిందూ ఐక్యవేదిక యాదాద్రి భువనగిరి జిల్లా ఆధ్వర్యంలో నేడు బంగ్లాదేశ్ హిందువులకు సంఘీభావం తెలుపుతూ.. బంగ్లాదేశ్ హిందువులపై దాడులకు నిరసనగా స్థానిక సావర్కర్ చౌరస్తా నుంచి ప్రధాన రోడ్డు గుండా ఎమ్మార్వో కార్యాలయం వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో పెద్ద ఎత్తున వివిధ కుల సంఘాలు హిందూ సంఘాలు భజన బృందాలు మహిళలు అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు కార్యక్రమంలో మాట్లాడుతూ...హిందూ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు శ్రీ కస్తూరి లక్ష్మీనారాయణ గారు బంగ్లాదేశ్లో హిందువులను కాపాడడానికి ఐక్యరాజ్యసమితి వెంటనే చొరవ తీసుకోవాలని అలాగే భారత ప్రభుత్వం కూడా తగు చర్యలు తీసుకొని బంగ్లాదేశ్ ప్రభుత్వం పై ఒత్తిడి చేయాలని బంగ్లాదేశ్ హిందువులను కాపాడలేకపోతున్న యూనిస్ నాయకత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు భారత్ లో ఉన్న హిందువులంతా బంగ్లా హిందువుల కోసం సంఘీభావం తెలుపుతూ...వారికి అండగా ఉండాలని పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్.ఎస్.ఎస్ జిల్లా అధ్యక్షులు బాధం ప్రకాష్ జీ హిందూ ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి కాలేరు లక్ష్మణ్ విశ్వరూప గురు స్వామి చెన్నా మహేష్ గురుస్వామి ఉపెందర్ గురుస్వామి చింత బాలయ్య హార్ట్ అఫ్ లివింగ్ విశ్వహిందూ పరిషత్ తెలంగాణ ప్రాంత సహకార్యదర్శి తోట భాను ప్రసాద్ ఆర్ఎస్ఎస్ నల్గొండ విభాగ్ కార్యవాహ తాడెం పాండు మరియు ఆర్యవైశ్య సంఘల నాయకులు వివిధ వ్యాపార వర్గాలు కౌన్సిలర్లు విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు పోత్నక్ రాఘవేందర్ బిజెపి జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ పోతంశెట్టి రవీందర్ రత్నపురం బలరాం చందా మహేందర్ మాయ దశరథ కార్యదర్శి సుక్కల శ్రీశైలం కోశాధికారి చామ రవీందర్ మాతృశక్తి జిల్లా సంయోజక అరుణ జ్యోతి విశ్వహిందూ పరిషత్ ఉపాధ్యక్షురాలు కొంగరి లావణ్య ఆర్యవైశ్య మహిళా నాయకులు హిందూ సంఘాలు జిల్లా ముఖ్య తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం జిల్లా మహా సభలను జయప్రదం చేయండి




సిపిఎం మండల కార్యదర్శి దూపటీ వెంకటేష్

ఆలేరు డిసెంబర్ 4 (నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో జిల్లా మహాసభల సందర్భంగా నిర్వహిస్తున్న జన జాతర బహిరంగ సభ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దూపటి వెంకటేష్ మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం,జిల్లా సమగ్రాభివృద్ధి కోసం పోరాడుతున్న సిపిఎం పార్టీ జిల్లా 3వ మహాసభలు చౌటుప్పల్ పట్టణంలో డిసెంబర్ 15,16 మరియు 17వ తేదీలలో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ మహాసభలను ప్రజలందరూ ఆదరించి జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి దూ పటి వెంకటేష్ పిలుపునిచ్చారు. గత పది సంవత్సరాల బిజెపి పాలనలో దేశంలో అనేక వైష్యమ్యాలు సృష్టించిందని అన్నారు. దేశ ప్రజల్లో స్వేచ్ఛ, స్వాతంత్రాలు, లౌకిక విధానం, పెడరల్ స్ఫూర్తిని నింపిన భారత రాజ్యాంగాన్ని మార్చి మనువాదాన్ని బలవంతంగా రుద్దాలనే ప్రయత్నం బిజెపి దాని అనుబంధ సంస్థ ఆర్ఎస్ఎస్ చేస్తుందని ఆవేదన వెలిబుచ్చారు. బిన్న సంస్కృతులకు,సాంప్రదాయాలకు,ఆచార వ్యవహారాలతో కలిగిన సువిశాల భారత దేశంలో మతం అనే రంగును పూసి మనుషుల మధ్యన విభజనలు తీసుకురావడానికి ప్రయత్నిస్తుందని అన్నారు. దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడానికి ప్రయత్నిస్తూ ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ ప్రైవేట్ పరం బిజెపి మోడీ ప్రభుత్వము చేస్తుందని తెలిపారు. మరోవైపు నిత్యవసర వస్తువుల ధరలు పెంచి సామాన్య ప్రజల జీవితాలతో,వారి బ్రతుకులతో ఆడుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శ వర్గ సభ్యులు సూదగని సత్య రాజయ్య ,జూకంటి పౌలు, నల్ల మాస తులసయ్య,పిక్క గణేష్ మండల కమిటి సభ్యులు సంగీ రాజు, మిట్ట శంకరయ్య, యాదగిరి, గ్యర భాస్కర్,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## భూక్యా మంగ్త నాయక్ మనవడి పుట్టిన రోజు వేడుక - నల్లమోతు చైతన్య గారి ఆశీర్వాదం



మిర్యాలగూడ డిసెంబర్ 4 (నిజం న్యూస్)

దామరచర్ల మండలంలోని బాలాజీ నగర్ గ్రామ మాజీ సర్పంచ్ భూక్యా మంగ్త నాయక్ గారి మనవడి మొదటి పుట్టిన రోజు వేడుక తుమ్మడం గ్రామంలోని కోటమైసమ్మ తల్లి ఆలయం వద్ద ఉన్న సీఎంఆర్ ఫంక్షన్ హాల్ నందు ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే గారి తనయుడు నల్లమోతు చైతన్య గారు చిన్నారిని ఆశీర్వదించారు.

ఈ సందర్భంగా తాజా మాజీ జెడ్పీటీసీ అంగోతు లలిత హాతీరాం నాయక్, మాజీ సర్పంచులు వాంకుడోతు రవీందర్ నాయక్, రమేష్ నాయక్, ఎస్సై శంకర్ నాయక్, భూక్యా మంగ్త నాయక్ గారి కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకను సందడిగా నిలిపారు. వేదికపై చిన్నారి పుట్టిన రోజు కేక్ కటింగ్ జరగగా, అతిథులు చిన్నారికి ఆరోగ్యవంతమైన భవిష్యత్తు కావాలని కోరుకున్నారు.

## వాసవి పరపతి సంఘం ఆధ్వర్యంలో రోగులకు పండ్ల పంపిణీ



ఆలేరు డిసెంబర్ 4 (నిజం చెపుతాం)

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు తమిళనాడు రాష్ట్ర మాజీ గవర్నర్

డాక్టర్ కొణిజేటి రోశయ్య మూడవ వర్ధంతి సందర్భంగా బుధవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోవాసవి పరపతి సంఘం ఆధ్వర్యంలో రోశయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ దావాఖానాలో రోగులకు పండ్లు మరియు బ్రెడ్ లను పంపిణీ చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ సముద్రాల (ఐడియా) శ్రీనివాస్,వాసవి పరపతి సంఘం కోశాధికారి కస్తూరి వెంకటేష్, ఉపాధ్యక్షులు సముద్రాల రవి,చోల్లేటి కనక భూషణం తదితరులు పాల్గొన్నారు.

## మహిళలను కోటీశ్వరులు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



గ్రామాలలో బెల్టు షాపులను నిర్మూలించే బాధ్యత మహిళలు తీసుకోవాలి–

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

చౌటుప్పల్,డిసెంబర్ 4(నిజం చెపుతాం):

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణంలోని పురపాలక సంఘం కార్యాలయంలో ప్రజా పాలన ప్రజా– విజయోత్సవాల కార్యక్రమంలో బుధవారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. గ్రామాలలో బెల్ట్ షాపులను నిర్మూలించే బాధ్యత మహిళలు తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. మెప్మా ఆధ్వర్యంలో 15 మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాల కింద 1 కోటి 50 లక్షల రుణాలను మహిళలకు అందజేశారు. చౌటుప్పల్ పట్టణంలో గల 50 మంది వీధి వ్యాపారులకు ఒక్కొక్కరికి రూ, 50,000/- చొప్పున రూ,25,50,000/- రుణ సదుపాయ చెక్కులను పంపిణీ చేశారు. కుటుంబంలో మహిళలు ఆర్థికంగా ఉంటే కుటుంబం బాగుపడుతుంది అన్నారు. శాసనసభ ఎన్నికల సమయంలో మహిళలకు నెలనెలా 2500 ఇచ్చిన హామీపై కట్టుబడి ఉన్నామన్నారు. గత ప్రభుత్వం చేసిన ఆర్థిక విధ్వంసం వల్ల ఆలస్యం అవుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పార్టీ అని, ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామన్నారు. మేము ప్రతిపక్షంలో ఉండి పదేళ్లు ఓపిక పట్టాం కానీ, టిఆర్ఎస్ నాయకులు ఒక సంవత్సరానికే ఎగిరెగిరి పడుతున్నారని విమర్శించారు. అధికారం కోల్పోయి మతిభ్రమించి పిచ్చిపిచ్చి మాటలు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. పి ఆర్ సి లకు జీతాలు వచ్చేలా ముఖ్యమంత్రి తో చర్చించి సకాలంలో జీతాలు వచ్చేలాచేస్తానని హామీ ఇచ్చారు. అంతేకాకుండా చౌటుప్పల్లో మహిళా శక్తి భవన్ ను 1000 గజాల్లో కట్టిస్తానని హామీ ఇచ్చారు. ప్రపంచంలో అన్ని రంగాలలో మహిళలే ముందున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు,వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్,మున్సిపల్ కౌన్సిలర్లు,మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నరసింహారెడ్డి,డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మండల అధ్యక్షులు బోయ దేవేందర్,పట్టణ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, పాలకవర్గ సభ్యులు, మేనేజర్ శ్రీధర్ రెడ్డి, మెప్మా టిఎంసి బి.కవిత, ఆర్పీలు,సంఘ సభ్యులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు,వీధి వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలన వైఫల్యాలకు నిరసనగా యాదగిరిగుట్టలో బీజేపీ బైక్ ర్యాలీ



యాదగిరిగుట్ట,డిసెంబర్4(నిజంచెపుతాం) కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలులో విఫలమైనందున రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు యాదగిరిగుట్ట పట్టణంలో బీజేపీ ఆధ్వర్యంలో 100 బైక్ లతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్ విచ్చేసి ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీ హామీలు ఇచ్చి 66 మోసాలు చేసిందని. ఎన్నికల ముందుతప్పుడు హామీలతో అమలుకు సాధ్యం కానీ పథకాలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేసే విధంగా పరిపాలన చేస్తున్నారని,ఉచిత బస్సు తప్ప ఇచ్చిన ఆరు గ్యారెంటీలో ఏ ఒక్కటి కూడా అమలు కాలేదని రాష్ట్రంలో ప్రజలు ఏ ఒక్క వర్గం కూడా సంతోషంగా లేరన్నారు. ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్లఐలయ్య అధికారంలోకి వచ్చే ముందు ఆలేరు ప్రజలకు ఇచ్చినటువంటి హామీలలో విఫలమై కేవలం ఫోటో షూట్ కె పరిమితమయ్యారని, పట్టణంలో బ్రిడ్జి తొలగిస్తానని ఇక్కడి నుండి యువకులకు ఉపాధి కల్పిస్తారని హామీ ఇచ్చి దానికి విస్మరించారని,గుంతల రోడ్లు తప్ప మంచి రోడ్లు లేవని ప్రజలకు ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పట్నం శ్రీనివాస్,జిల్లా కార్యదర్శి కదురి అచ్చయ్య,స్టేట్ కౌన్సిల్ నెంబర్ రచ్చ శీను,పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్,మండల అధ్యక్షుడు గుంటిపల్లి సత్యం,ప్రధాన కార్యదర్శి ఆకుల చంద్రమౌళి, భాను,మల్లేష్,దొమ్మట ప్రభాకర్, వాసుదేవ రెడ్డి,బుచ్చిబాబు ,నరేష్ ,సుడుగు రాజిరెడ్డి,బోనగిరి శ్యామ్ సుందర్,జవహర్, వీరేష్ ,ఆకుల దేవేందర్, అజయ్,సురేష్,నరేష్ ,శివ ,వంశ

## మునుగోడు మండలంలో వివిధ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



మునుగోడు నవంబర్ 04 (నిజం న్యూస్): మునుగోడు మండలం పులిపల్పుల గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాలలో తన సొంత ఖర్చులతో విద్యార్థులకు డిజిటల్ క్లాస్ ల కోసం మెటీరియల్ ఇప్పించి డిజిటల్ క్లాస్ రూమ్ ను ప్రారంభించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి, అనంతరం 20 లక్షల వ్యయంతో ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం రాజగోపాల్ రెడ్డి బిరెల్లి గూడెం గ్రామంలో 20 లక్షల వ్యయంతో గ్రామపంచాయతీ నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన, కొరటికల్లు గ్రామంలో రెండు కోట్ల 30 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించే 33/11 కె.వి విద్యుత్ సబ్ స్టేషన్ శంకుస్థాపన చేసిన మునుగోడు శాసనసభ్యులు రాజగోపాల్ రెడ్డి. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

## తెలంగాణ ప్రభుత్వ ప్రజా పాలన ప్రజా విజయోత్సవంలో భాగంగా ఆందోళన మైసమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు



చౌటుప్పల్,డిసెంబర్ 4(నిజం చెపుతాం):

శ్రీ ఆందోల్ మైసమ్మ దేవస్థానం దండు మల్కాపురం గ్రామం నందు బుధవారం ప్రజాపాలన-ప్రజా విజయోత్సవాల సందర్భంగా అమ్మవారికి అభిషేకములు మరియు ప్రత్యేక కుంకుమార్చన మరియు సహస్రనామార్చన కార్యక్రమాలు నిర్వహించి తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా,సుఖ సంతోషాలతో జీవించాలని పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగినదని కార్య నిర్వహణాధికారి ఎస్.మోహన్ బాబు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో దేవాలయ అర్చకులు మరియు సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.

## కొంపల్లి లోసీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



మునుగోడు నవంబర్ 04 (నిజం న్యూస్): మునుగోడు మండలం కొంపెల్లి గ్రామంలో సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సీసీఐ అధికారులు ఇబ్బంది పెడుతున్నారంటూ ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చిన స్థానిక రైతులు కొనుగోలు కేంద్రానికి వచ్చిన పత్తిని నాలుగైదు రోజులు దిగుమతి చేసుకోకుండా ఇబ్బందులు పెడుతున్నారంటూ రైతుల ఆవేదన సీసీఐ అధికారుల పై మండిపడ్డ రాజ్ గోపాల్ రెడ్డితేమశాతం విషయంలో సీసీఐ అధికారులు ఉపయోగించే మిషన్లపై అనుమానాలు వ్యక్తం చేసిన రైతులు వాతావరణ పరిస్థితులు మారిన నేపథ్యంలో ట్రాక్టర్లు వచ్చిన వెంటనే తేమ శాతాన్ని చెక్ చేయాలని సీసీఐ అధికారులకు సూచన వచ్చిన ట్రాక్టర్ ను వచ్చినట్టే దిగుమతి చేసుకుని రైతులను ఇబ్బంది పెట్టొద్దన్న ఎమ్మెల్యే ఇలాంటి సంఘటనలు ఇకనుండి జరగకూడదు...

## మదీనాగూడలోని శ్రీ చైతన్య కాలేజి గుర్తింపు రద్దు చేయాలి



మిర్యాలగూడ డిసెంబర్ 4 (నిజం న్యూస్)

విద్యాబుద్ధులు నేర్పించాల్సిన ఉపాధ్యాయులే విద్యార్థినులకు అసభ్యకర మెసేజ్ లు పంపడం దుర్మార్గమైన చర్య...

...లింగంగౌడ్ మదీనాగూడ లోని శ్రీ చైతన్య కాలేజీలో పనిచేసే వైస్ ప్రిన్సిపల్ విద్యార్థినులకు అసభ్యకర మెసేజ్ లను స్నాప్ చాట్ లో పంపిస్తూ మానసికంగా వేధిస్తు శునాకనందం పొందుతున్న అతనిని అరెస్ట్ చేసి,కళాశాల గుర్తింపు రద్దు చేయాలని బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కళాశాల ముందు నిరసన వ్యక్తం చేస్తూ ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ మాట్లాడుతూ ఇప్పటికే కార్పొరేట్ కాలేజీల ఒత్తిడికి తట్టుకోలేక అనేకమంది మానసిక వేదనతో ఆత్మహత్యలు చేసుకుంటుంటే ఆ సంఘటనలు మరవక ముందే మదీనాగూడ భారతి భవన్ శ్రీ చైతన్య కాలేజీలో అమ్మాయిలను వేధించిన సంఘటన జరగడం దురదృష్టకరం.విద్యాబుద్ధులు నేర్పిస్తూ కంటికి రెప్పలా కాపాడుతూ గొప్ప ప్రయోజకులను చేయాల్సిన అధ్యాపకులే సభ్య సమాజం తలదించుకునేలా ప్రవర్తిస్తూ అసభ్యకరమైన మెసేజ్ లను స్నాప్ షాట్ లో పంపడం చాలా దుర్మార్గమైన సంఘటనని అన్నారు.వేంటనే అతనిని అరెస్టు చేసి కళాశాల గుర్తింపు రద్దు చేయాలని లింగంగౌడ్ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తెలంగాణ యువజన విద్యార్థి పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు బూర శ్రీనివాస్ గౌడ్, గోదా రవికుమార్, బండి నరేష్

## ప్రజా పాలన ప్రజా- విజయోత్సవాల కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



మునుగోడు నవంబర్ 04 (నిజం న్యూస్): మునుగోడు పట్టణంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఫంక్షన్ హాల్లో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ - సెర్ప్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా పాలన ప్రజా - విజయోత్సవాలు కార్యక్రమంలో పాల్గొన్న మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మునుగోడు నియోజకవర్గంలోని ఆరు మండలాలలో 1692 మహిళా సంఘాలకు 15 కోట్ల 20 లక్షల బ్యాంకు లింకేజి రుణాలు ఆరు మండలాలలోని 1184 మహిళా స్వయం సహాయక సంఘాలకు 46 లక్షల 72 వేల వడ్డీ లేని రుణాలు ఆరు మండలాల్లోని 816 మహిళా సంఘాలకు 17 కోట్ల 32 లక్షల రుణాలను ప్రభుత్వం తరపున అందజేసిన కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి కామెంట్స్...

తెలంగాణ పిల్లలు ప్రాణాలు వదులుకుంటుంటే చలించి సోనియమ్మ తల్లి తెలంగాణ ఇచ్చింది పేద ప్రజలు, మహిళలు,బడుగు బలహీన వర్గాల బతుకులు బాగుపడతాయని తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కానీ 10 సంవత్సరాలలో ఎవరి బతుకులు బాగుపడలేదు మీ అందరి ఆశీర్వాదంతో ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది మీకు అండగా ఉండాల్సిన బాధ్యత మాపై ఉంది మహిళలకు ఎంత చేసినా తక్కువేమహిళా శక్తికి ఉన్నంత శక్తి విశ్వంలో ఎవరికి లేదు

నూటికి నూరు శాతం పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లులు కట్టించే బాధ్యత మాది రాబోయే రోజుల్లో మహిళలకు ఇచ్చిన హామీలన్ని నెరవేరుస్తాం మహిళా శక్తి క్యాంటీన్లకు ప్రభుత్వం ఐదు లక్షల రూపాయల రుణ సదుపాయం అందిస్తుంది

ఇంటికి లక్ష్మి ఇల్లాలు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధికారులు మహిళలు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు...

## పోస్టాఫీస్ ను పునరుద్ధరించాలి



-వరికుప్పల మల్లేశం బిఆర్ఎస్ జిల్లా నాయకులు

వలిగొండ డిసెంబర్ 4 (నిజం చెపుతాం)

మండలంలోని సంగెం గ్రామంలో గత కొంతకాలంగా పోస్ట్ ఆఫీస్ సేవలు లేనందున ఆ గ్రామ వృద్ధులు పెన్షన్ దారులు అనేక ఇబ్బందులు పడుతున్నారని టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు వరికుప్పల మల్లేశం బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అన్నారు. గ్రామంలో వయోవృద్ధులు పెన్షన్ దారులు 600 మంది ఉన్నారని జనాభా 5000 మంది 2600 వందల ఓటర్ల జనాభా ఉన్నందున ప్రభుత్వం తక్షణమే స్పందించి పోస్ట్ ఆఫీస్ ను పునరుద్ధరించి వృద్ధులను, పెన్షన్ దారులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## మండలంలో నిర్వహిస్తున్న సీఎం కప్ ను విజయవంతం చేయాలి.



తుర్కపల్లి,డిసెంబర్ 4(నిజం చెపుతాం) :

ఈనెల 7 నుండి 12వ తేదీ వరకు మండలంలో నిర్వహిస్తున్న సీఎం కప్ 2024 ను విజయవంతం చేయాలని ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి కోరారు. బుధవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సీఎం కప్ సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ స్థాయిలో ఈనెల 7 నుండి 8వ తేదీ వరకు నిర్వహించి ఇందులో నైపుణ్యం కలిగిన క్రీడాకారులను 10,11,12 వ తేదీల్లో మండల స్థాయి తుర్కపల్లి మండలం రాంపూర్ మోడల్ స్కూల్ ఆవరణలో ఆడించి అందులో నైపుణ్యం కలిగిన క్రీడాకారులను జిల్లా స్థాయికి ఎంపిక చేయనున్నట్లు తెలిపారు .ఫుట్బాల్ సీనియర్ మెన్స్ అండ్ ఉమెన్స్, కబడ్డీ సీనియర్స్ మెన్స్ అండ్ ఉమెన్స్, కోకో సీనియర్ మెన్స్ అండ్ ఉమెన్స్, వాలీబాల్ జూనియర్ బాయ్స్ గర్ల్స్ అండర్ 18 అథ్లెటిక్స్ అండర్ 14 బాయ్స్ అండ్ గర్ల్స్, ట్రై అదాలిన్ కిడ్స్, జావెలిన్ జూనియర్ బాయ్స్ అండ్ గర్ల్స్, వయస్సు 14 నుండి 20 సంవత్సరాలు, సీనియర్ మేన్స్ అండ్ ఉమెన్స్ ఓపెన్ కేటగిరి 100 మీటర్స్, 400 మీటర్స్, లాంగ్ జంప్ షాట్ ,పుట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రీడాకారులు రిజిస్ట్రేషన్ ఆన్లైన్ ద్వారా చేసుకోవాలని తెలిపారు%ఫ్ట్రజూ ం://ఏఎఏబజూ2024 వశ్రీఖఅస్త్రుఖఖ. ప్రశీజఱఅ% అని ఆన్లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ దేశనాయక్ ఎంఈఓ మాలతి , ఎంపీఓ వెంకటేశ్వర్లు ,వ్యాయామ ఉపాధ్యాయులు వెంకట్ రెడ్డి, చంద్రమౌళి, రమేష్ రెడ్డి, కవిత, రామ్మోహన్ ,ధనలక్ష్మి, పాల్గొన్నారు.

## అమరుల ఆశయాలు ఆకాంక్ష లకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వ పాలనా కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జక్కలి ఐలయ్య యాదవ్



సంస్థాన్ నారాయణపురం,డిసెంబర్,4(నిజం చెపుతాం):

ప్రజా తీర్పు కు ఏడాది పూర్తి సందర్భంగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన ఐలయ్య యాదవ్.తెలంగాణా రాష్ట్రం కోసం ప్రాణత్యాగాలు చేసిన అమరుల ఆశయాల కు ఆకాంక్ష లకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జక్కలి ఐలయ్య యాదవ్ అన్నారు. 10సంవత్సరాల టిఆర్ఎస్ పాలనా లో అవినీతి అక్రమాలు దోపిడీ అరాచకాల కు పాల్పడుతు ప్రజా సంపద ను కొల్లాకొడుతూ నియంత పాలనా చేశారని అందుకే కెసిఆర్ కు వ్యతిరేకంగా ప్రజలు తీర్పు ఇచ్చి సంవత్సరం అయినా వారి తీరు మారలేదాన్నారు.కెసిఆర్ ప్రభుత్వని ఓడించి కాంగ్రెస్ కు ప్రజా తీర్పు ఇచ్చి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి ఐలయ్య యాదవ్ కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు.తెలంగాణా కోసం పోరాటం చేసిన వారందరిని కెసిఆర్ ప్రభుత్వం అవమానాపరిచితే ఉద్యమ కారుల సలహాలు సూచనలతో కాంగ్రెస్ ప్రభుత్వం నీతి నిజాయితీగా సమర్ధవంతమైన పాలనా నియోజకవర్గంలో రాష్టంలో జరుగుతుందని చెప్పారు.

## మిర్యాలగూడలో ఘోర ప్రమాదం - కారును ఢీ కొట్టిన ట్రాక్టర్, ఒకరు మృతి

మిర్యాలగూడ, డిసెంబర్ 4:(నిజం న్యూస్)

మిర్యాలగూడ మండలం గూడూరు గ్రామ శివారులోని కీర్తి రైస్ మిల్లు వద్ద ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. షేక్ నసీర్ (42) తండ్రి నాగులు మీరా, వృత్తి వ్యాపారిగా ఉన్న నసీర్ తన మిత్రుడు నాగభైరవు వీర సీతారామరాజు (తండ్రి వెంకటేశ్వర్లు)తో కలిసి %ూప్రా% 28 డీఎన్ 1332 నంబర్ గల కారులో గుంటూరు ప్రయాణమవుతుండగా ఈ దుర్ఘటన జరిగింది.ఉదయం సుమారు 11:30 గంటల సమయంలో వారి కారు కీర్తి రైస్ మిల్లు వద్దకు చేరుకునే సమయానికి %ూ% 05 ఈఎఫ్ 5370 %డ ూ% 05 ఈపి 5369 నంబర్లున్న ట్రాక్టర్ను దీరావత్ సురేష్ (తండ్రి సైదా) నిర్లక్ష్యంగా నడిపి, హెచ్చరికలు లేకుండా రోడ్డు మధ్యన ఎడమవైపు తిప్పాడు. ఈ క్రమంలో ట్రాక్టర్ ట్రాలీ వెనుక భాగాన్ని కారు ఢీకొనగా, కారు ఎడమవైపున కూర్చున్న నసీర్ ఎడమ కంటి పై భాగంలో తీవ్ర గాయాలు పొందాడు.తక్షణమే మిర్యాలగూడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినప్పటికీ మెరుగైన చికిత్స కోసం నల్గొండకు తీసుకువెళుతుండగా మార్గమధ్యంలోనే నసీర్ ప్రాణాలు కోల్పోయాడు. మృతుడికి ఒక భార్య, ఇద్దరు కూతుర్లు సంతానంగా ఉన్నారు.పమాదంపై మృతుడి అన్న షేక్ నజీర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. మిర్యాలగూడ రూరల్ పోలీసులు ట్రాక్టర్ డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా జరిగిన ఈ ప్రమాదంపై విచారణ చేస్తున్నారు.రిపోర్ట్: మిర్యాలగూడ రూరల్

## సేవా దృక్పథంతో దూసుకెళ్తున్న మునుగోడు నియోజకవర్గం లోని ఏకైక మైనార్టీ నాయకులు రహీం షరీఫ్



ఆయన మతం మానవత్వం ఆయన సేవ భావం సమానత్వం

సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్4,(నిజం చెపుతాం):

సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం గత కొన్నాళ్లుగా తన శక్తి వంచన లేకుండా తనదైన శైలిలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు మునుగోడు నియోజకవర్గం మైనార్టీ నాయకులు ఎండి రహీమ్ షరీఫ్.ఈ కార్యక్రమాల్లో భాగంగా మండల కేంద్రంలో వివిధ గ్రామాలలో వృద్ధులకు చేతి కర్రలు,వికలాంగులకు అవసరమైనటువంటి పరికరాలు, చలికాలంలో ముసలి వాళ్లకు,అనాధలకు దుప్పట్లు,పంచుతూ తన యొక్క సేవా భావాన్ని చాటుకుంటున్నారు. అంతేకాకుండా బడుగు బలహీన వర్గాల రాజకీయ సామాజిక సమస్యలపై ఎల్లప్పుడూ పోరాడుతూ ప్రజలలో ఉంటున్నటువంటి వ్యక్తి రహీం షరీఫ్. ఇలాంటి వ్యక్తిని వివిధ గ్రామాల్లోని ప్రజలు రాజకీయంగాను,ఆర్థికంగానూ ఎదగాలని కోరుకుంటున్నారు.

## మాదిగల మహా గర్జనను విజయవంతం చేయాలని బైక్ ర్యాలీ

యాదగిరిగుట్ట,డిసెంబర్4(నిజంచెపుతాం) జనవరి 19 మేడి పాపన్న ఆధ్వర్యంలో హైదరాబాదులో జరిగే మాదిగల మహా గర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలని.ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో యాదగిరిగుట్ట మండలంలోని పలు గ్రామాల్లో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ జిల్లా ఇన్చార్జి కూరెళ్ళ రమేష్ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం తర్వాత సుప్రీంకోర్టు రిజర్వేషన్లకు అనుమతించిందని. మొట్టమొదటగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్గీకరణ ప్రక్రియ మొదలు పెడతామని చెప్పి మోసం చేశారని ఎద్దేవా చేశారు. ఏబిసిడి వర్గీకరణ చేయకుండా ఉద్యోగ నియమకాలు చేపట్టొద్దని. అసైన్డ్ భూములను రెగ్యులరైజ్ చేసి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పరిశుద్ధ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని. లీడ్ క్యాప్ భూములను రక్షించి పరిశ్రమలు ఏర్పాటు చేసి.నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. డప్పు చెప్పు వృత్తిదారులకు 4000 పెన్షన్ ప్రకటించాలని డిమాండ్ చేశారు.

## యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్: 2025 మే నాటికి 4వేల మెగావాట్ల ఉత్పత్తి - ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



మిర్యాలగూడ డిసెంబర్ 4 (నిజం న్యూస్)

దామరచర్ల మండలం వీర్లపాలెంలోని యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్లో ఈ నెల 7న రెండో యూనిట్ విద్యుదుత్పత్తి కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రారంభించనున్నారు. సీఎం పర్యటన సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (%దీూ=%) స్థానిక సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ గారితో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, "వచ్చే ఏడాది మార్చి 31 నాటికి యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్లోని ఐదు యూనిట్లలో విద్యుదుత్పత్తిని ప్రారంభిస్తాం. 2025 మే నాటికి 4వేల మెగావాట్ల విద్యుత్తును గ్రిడ్డుకు అనుసంధానం చేయడానికి ప్లాంట్ పూర్తి చేస్తాం. విద్యుత్తు డిమాండ్ను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తోంది," అని అన్నారు.



ఇది కాక, కాంగ్రెస్ ప్రభుత్వ చొరవతోనే ఈ ప్లాంట్ పనులు వేగంగా సాగుతున్నాయని, నాణ్యమైన విద్యుత్తును అందించే దిశగా తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు. విద్యుత్ కోతలు లేని రాష్ట్రంగా ముద్రవేసే కృషి కొనసాగుతోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, %దీూ=% బ్రదర్స్ పాల్గొన్నారు.

## మహిళా సంఘాలకు రూ.2.85 కోట్ల రుణాల పంపిణీ



కోదాడ న్యూస్ డిసెంబర్ 04,( నిజం చెపుతాం )

సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో జరిగిన ప్రజా పాలన విజయోత్సవ కార్యక్రమం లో భాగంగా ఇందిరా మహిళ శక్తి పథకం కింద మహిళా సంఘాలకు 2 కోట్ల 85 లక్షల రూపాయలు మంజూరు అయినట్లు తెలిపారు. కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి ప్రత్యేక చొరవతో ఇందిర మహిళా శక్తి పథకం కింద 35 సంఘాలకు మంజూరైన రూ.2.85 కోట్ల విలువైన రుణాల చెక్కును మునిసిపల్ చైర్మన్ సామినేని ప్రమీల చేతుల మీదుగా సంఘ బంధాలకు అందజేశారు. ఈ సందర్భంగా కోదాడ మున్సిపాలిటీ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్ మాట్లాడుతూ, మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యువత, మహిళల అభివృద్ధి కోసం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి అభివృద్ధి చెందేటట్లుగా కృషి చేస్తుందని అన్నారు. మహిళలు, మహిళా సంఘాలు పథకాలను సద్వినియోగపరచుకొని అభివృద్ధి చెందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, కమిషనర్ రమాదేవి, గంధం యాదగిరి, తిపిరిశెట్టి సుశీల రాజు, సంఘ బంధాల సిబ్బంది, మహిళలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వేరుశనగ పంటలో లద్దెపురుగు నివారణ కోసం విషపుఎర తయారీ మరియు ఉపయోగం



పెన్ పహాడ్ డిసెంబర్ 4 నిజం చెపుతాం: వేరుశనగ పంట లో లద్దే పురుగు నివారణ కోసం విషపు ఎర్ర తయారీ మరియు ఉపయోగం గూర్చి బుధవారం మండల పరిధిలోని గాజుల మల్కాపురంలో (కేవీకే)కృషి విజ్ఞాన కేంద్రం గడ్డిపల్లి శాస్త్రవేత్తలు కిరణ్ మరియు నరేష్ మార్గదర్శకత్వంలో, గ్రామీణ కృషి అనుభవం కార్యక్రమం (రావె) ప్రోగ్రామ్ లో భాగంగా మల్లారెడ్డి విశ్వవిద్యాలయం హైదరాబాద్ కి చెందినా విద్యార్థి నీలు గీతిక గౌతమి గాయత్రి దీప్తి లక్ష్మీ ప్రసన్న కీర్తి హరిణీ నందినీ లావణ్య కృష్ణవేణీ హిరణ్మయి శ్రీ వర్ధిని మేఘన . వీరూ అందరు కలిసి గాజులమల్కాపురం కి చందినరైతు పత్తినాయక్ గారి వేరుశనగ పొలంలో లద్దే పురుగుకి వ్యతిరేకంగా విషపుఎర తయారీ మరియు దాని వినియోగం చూపించారు. పాల్గొన్న రైతులు:పత్తి నాయక్, రవినాయక్, అంజయ్య, వెంకట్ రెడ్డి, మరియు నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## సూర్యాపేట జిల్లా...హుజూర్నగర్ నియోజకవర్గంలో మఠంపల్లి ఎస్సై గా విదులు నిర్వహిస్తున్న రామాంజనేయులు సస్పెన్షన్....



పలు అవినీతి ఆరోప ణల నేపథ్యంతో జిల్లాలోని మఠంపల్లి ఎస్సై రామాంజనేయులును విధుల నుంచి తొలగిస్తున్నట్లు తెలంగాణ మల్టీ జోన్-2 ఐజీ సత్య నారాయణ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. మట్టపల్లికి చెందిన ఓ వ్యక్తి అమెరికాలో స్థిరప డ్డారు. ఇటీవల ఎస్సై రామాంజనేయులు ఆ వ్యక్తికి చెందిన కారు మట్టపల్లిలోనే ఉండటంతో తన సొంత అవసరాల కోసం వినియో గించుకొని తిరిగి ఇస్తానని తీసుకున్నారు. కానీ వారం రోజులు గడుస్తున్నా కారును తిరిగి ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తుండ టంతో బాధితుడు ఈ విషయమై డీజీపీతో పాటు జిల్లా ఎస్పీకి ఈ- మెయిల్ ద్వారా పిర్యాదు చేశారు...ఎస్సైపై విచారణకు ఆదేశించిన అధికారులకు ఈ ఘటనతోపాటు పలు అవినీతి ఆరోపణలు వెలుగు చూసినట్లు సమాచారం..

దీంతో ఎస్సై రామాంజనేయు లును విధుల నుంచి తొలగిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేశారు...

## బస్సుల సంఖ్య పెంచాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కోదాడ డిపో నందు నిరసన



కోదాడ,డిసెంబర్ 04(నిజం చెపుతాం) సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా బస్సుల సంఖ్య పెంచాలని నిరసనలు తెలుపుతూ ధర్నా నిర్వహించారు. బుధవారం కోదాడ డిపో నందు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కోదాడ హుజూర్నగర్ డివిజన్ సంఘ నాయకులు మాట్లాడుతూ. తెలంగాణ స్టేట్ గవర్నమెంట్ అధికారంలో వచ్చే క్రమంలో అనేక రకాలైన వాగ్దానాలు చేసింది అందులో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కూడా ఒక వాగ్దానం దానిని అమలు చేశారు దానికి మేము సంతోషమే కానీ బస్సుల సంఖ్యను పెంచకుండా రాష్ట్రవ్యాప్తంగా మూడు వేల బస్సుల సంఖ్యను రద్దు చేయడం జరిగింది. ఇది వాస్తవ కాదా అని దీనిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ప్రయాణికులకు రద్దీ లేకుండా బస్సుల సంఖ్యను పెంచాలని మరియు అలాగే గతంలో ఎన్ని బస్ స్టాపులు ఉన్నాయో ఆ స్టాపులలో బస్సును ఆపాలని ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా ప్రయాణ సౌకర్యం కల్పించాలని. బస్సులలో స్త్రీలను గౌరవించాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలుపుతూ ధర్నా చేశారు. బస్సుల సంఖ్యను పెంచని యెడల రాబోయే రోజులలో మా పార్టీ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున భారీ ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రభుత్వం దిగివచ్చి బస్సులు పెంచే వరకు ఉద్యమం చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా కోదాడ డిపో ఇన్చార్జి కి మెమొరండో అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ సూర్యాపేట జిల్లా నెంబర్ పేర్ల నాగయ్య, డివిజన్ కార్యదర్శి వాస పల్లయ్య, టి యు సి ఐ సయ్యద్ హుస్సేన్, జిల్లా అధ్యక్షులు చందన బోయిన లక్ష్మి, పిఓడబ్ల్యూ హుజూర్నగర్ అధ్యక్షురాలు అంబాటి బిక్షం, పావని, మల్లంజి, మహిళలు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈనెల 7 వ తారీకు ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గిరిధర్ రెడ్డి

తుంగతుర్తి ప్రతినిధి డిసెంబర్ 4 నిజం చెపుతాం

తుంగర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఈనెల 7 వ తారీకు ఉదయం 11 గంటలకు తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణ ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ ప్రమాణ స్వీకార ఉత్సవానికి స్థానిక శాసనసభ్యుల మందుల సామెల్ హాజరుకానున్నట్లు స్పష్టం చేశారు. మార్కెట్ అభివృద్ధి తో పాటు రైతుల అభివృద్ధికి కృషి చేస్తానని తెలియజేస్తూ, గత పాలకులు ఈ వ్యవసాయ మార్కెట్ యార్డును నిర్లక్ష్యానికి గురి చేశారని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉమ్మడి జిల్లా మంత్రులు,స్థానిక శాసనసభ్యులు మందుల సామెల్ సహకారంతో మోడల్ మార్కెట్ గా తీర్చిదిద్దుతానని తెలిపారు. పాలకవర్గం ప్రమాణ స్వీకారానికి తుంగతుర్తి, మద్దిరాల, నూతనకల్ మండలాల గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి,డిసిఎంఎస్ డైరెక్టర్ తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, పట్టణ అధ్యక్షులు ఉప్పుల రాంబాబు యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు సగ్గం నరసయ్య, భూక్య మధు నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కలకోట్ల మల్లేష్, పోలెపాక అంజయ్య,మంగళపల్లి నాగరాజు, అబ్దుల్, అందే రామ్, అశోక్, అక్కినపల్లి నరేష్, భాస్కర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆసరా పెన్షన్లను రెట్టింపు చేయాలి బిట్టు నాగేశ్వరరావు



పెన్ పహాడ్ డిసెంబర్ 4 నిజం చెబుతాం:

ఎన్నికల సందర్భంగా ఆసరా పెన్షన్లు రెట్టింపు చేస్తామని నేటి ముఖ్యమంత్రి నాటి ఎన్నికల సభలో హామీ ఇచ్చారని ముఖ్యమంత్రిగా ఎన్నికై సంవత్సరమైన సందర్భంగా ఆసరా పెన్షన్లు రెట్టింపు చేయాలని సూర్యాపేట జిల్లా తెలంగాణ వికాస్ సమితి అధ్యక్షులు బిట్టు నాగేశ్వరరావు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు బుధవారం ఆయన పెన్ పహాడ్ మండల కేంద్రంలో పాత్రికేయులతో మాట్లాడుతూ... వృద్ధులకు ఇచ్చే ?2000 రూపాయల పెన్షన్లు 4000 రూపాయలకు పెంచాలని వికలాంగులకు ఇస్తున్న 3 వేల రూపాయల పెన్షన్లు 6 వేలకు పెంచాలని ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అలవిగాని వాగ్దానాలు ఇచ్చిందని వాటిని అమలు చేయలేక నేడు తలలు పట్టుకుంటున్నారని, కళ్యాణ లక్ష్మి పథకంలో లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తానని వాగ్దానం చేసి సంవత్సరం గడిచినప్పటికీ ఆ వాగ్దానం అమలు కాలేదని 18 సంవత్సరాల నిండి వివాహమైన మహిళలకు నెలకు 2500 రూపాయల నగదు ఇస్తామని రైతు భరోసా రైతు రుణమాఫీ వాగ్దానాల అమలులో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చలేక పోవడం వల్ల ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల వ్యతిరేకత ప్రారంభమైందని అందువల్ల రేవంత్ సర్కారు తగు జాగ్రత్తలు తీసుకొని మసలు కోవాలని ఆయన హితవు పలికారు వితంతువులకు వృద్ధులకు వికలాంగులకు ఇచ్చే పెన్షన్లను 25వ తారీకు వచ్చిన ఇవ్వకుండా గత ప్రభుత్వం మాదిరిగానే ఇబ్బందులపాలు చేస్తుందని ప్రజలలో ఒకటవ తేదీ నుంచి 5వ తేదీ వరకు లబ్ధిదారుల ఇళ్లకే పెన్షన్ పంపించాలని ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని ఆదర్శంగా తీసుకోవాలని, రేషన్ కార్డులు అవిగో ఇవిగో అంటూ కాలంవెల్లబుచ్చు తున్నారని తక్షణమే నూతన రేషన్ కార్డులు పంపిణీ ప్రక్రియ చేపట్టాలని ఆయన కోరారు......

## సమాజంలో ఓరుగంటి చేసిన సేవలు మరువలేనివి



బీ ఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గుజ్జ యుగంధర్ రావు

తుంగతుర్తి ప్రతినిధి డిసెంబర్ 4 నిజం చెపుతాం

తుంగతుర్తి మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయులు, తెలంగాణ ఉద్యమకారులు ఓరుగంటి సత్యనారాయణ ఇటీవల మరణించడంతో బుధవారం ఆయన చిత్రపటానికి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుజ్జ యుగంధర్ రావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఒక ప్రక్క ఉన్నతమైన ఉపాధ్యాయ వృత్తిలో రాణిస్తూ మరొక పక్క రాజకీయ రంగంలో రాణించి నిబద్ధకల నాయకునిగా గుర్తింపు పొందిన వ్యక్తి అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన అలుపెరుగని పోరాటం చేశారని గుర్తు చేశారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య, గుండగాని రాములు గౌడ్, కొండగడుపుల వెంకటేష్, గోపగాని వెంకన్న గౌడ్, ఉప్పుల నాగమల్లు, తిరుపతి పాల్గొన్నారు.

## ఎటువంటి షరతులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి



హుజూర్ నగర్ డిసెంబర్ 4 నిజం చెపుతాం

రైతుసంఘం జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం రైతులు పండించిన ధాన్యంను ప్రభుత్వం ఎర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఎటువంటి షరతులు లేకుండా కోనుగోలు చేయాలనీ రాష్ట్ర రైతుసంఘం జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం అన్నారు. పట్టణం లోని వివిధ ప్రాంతాలలో రైతులు పండించిన ధాన్యం అమ్ముకోడానికి రహదారిపై, కాళీ స్థలాల్లో ఆరబోసూకోగా కొన్ని ప్రాంతాలలో వర్షాలు పడి ధాన్యం తడిచి పోయి రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో వర్షాలు వచ్చినప్పుడు కనీసం పట్టాలు కూడా ఇవ్వడం లేదన్నారు. తక్షణమే సంబంధిత శాఖ అధికారులు స్పందించి తడిచిన ధాన్యం కొనుగోలు చేసేలా ఆదేశాలు జారీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## హుజూర్ నగర్ పట్టణ ఓ బి సి డిపార్ట్మెంట్ పట్టణ అధ్యక్షుడిగా పుప్పాల రవికుమార్ నియామకం



హుజూర్ నగర్ డిసెంబర్ 4 నిజం చెపుతాం

హుజూర్నగర్ పట్టణ ఓబీసీ డిపార్ట్మెంట్ అధ్యక్షుడిగా పుప్పాల రవికుమార్ నియమిస్తూ ఓబీసీ డిపార్ట్మెంట్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు శెట్టి రామచంద్రరావు హుజూర్నగర్ పట్టణంలో నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శెట్టి రామచంద్ర రావు మాట్లాడుతూ అభివృద్ధి ప్రదాత మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి సహకారంతో హుజూర్నగర్ నియోజకవర్గం అన్ని రంగాల్లో ముందుకు వెళ్తుందని బడుగు బలహీన వర్గాల అభివృద్ధి లక్ష్యంగా ఆయన ముందుకు కొనసాగుతున్నారని ఆయన నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందన్నారు. అనంతరం నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన పుప్పాల రవికుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని ఓబీసీల అభివృద్ధి కోసం తన శక్తి మేర పనిచేస్తానని, హుజూర్నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్ సహకారంతో ముందుకు కొనసాగుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మేళ్లచెరువు మాజీ దేవాలయ చైర్మన్ ఇరిగెల పోలిరెడ్డి, మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ, హుజూర్నగర్ పట్టణ అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాస్, కాపు యూత్ నాయకులు కొట్టు శేఖర్, ఏపూరి సందీప్, నందిగామ కరుణాకర్, ముడెం సాయి కిరణ్ రెడ్డి, కీర్తి రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల మద్దతు కోరిన వరంగల్ - ఖమ్మం - నల్గొండ టీచర్ ఎమ్మెల్సీగా పోటీచేస్తున్న స్వతంత్ర అభ్యర్థి జంగిటి కైలాసం



పెన్ పహాడ్ డిసెంబర్ 4 నిజం చెపుతాం:

వరంగల్ - ఖమ్మం - నల్గొండ టీచర్ ఎమ్మెల్సీ గా పోటీచేస్తున్న స్వతంత్ర అభ్యర్థి జంగిటి కైలాసం తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ( టి యు టి ఎఫ్ ) రాష్ట్ర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు రామినెని వెంకటేశ్వర్లు(ఆర్.వి), లచ్చుమల్ల వెంకన్న(ఎల్.వి) తో కలిసి పెనుపహాడ్ మండల కేంద్రం లో పత్రికా సమావేశం ఏర్పాటు చేసి సూర్యాపేట జిల్లాలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల మద్దతు కోరడం జరిగింది. ఈ సందర్భంగా స్వతంత్ర అభ్యర్థి జె.కైలాసం మాట్లాడుతూ 40 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిని కొనసాగించి జూన్ నెలలో పదవి విరమణ చేయడం జరిగింది. ప్రస్తుతం ఉన్న ఎమ్మెల్సీల ఉదాసీన వైఖరి కారణంగా గత ప్రభుత్వం హుటాహుటిన 317 జీ ఓ ని తీసుకొని వచ్చి ఉద్యోగ ఉపాధ్యాయులను ఉమ్మడి జిల్లాలోని అన్ని జిల్లాలకు బదిలీ చేయడం జరిగింది.దీని కారణంగా ఎంతో మంది ఉద్యోగ ఉపాధ్యాయులు తమ స్థానికత కోల్పోయి పక్క జిల్లాలో ఉద్యోగం చేస్తున్నారు. వాళ్ళు పడుతున్న ఇబ్బందులని చూసి మనసు చలించి రాబోయే టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలలో పోటీ చేయడానికి మీ ముందుకు రావడం జరిగింది. %ూ=జ% కమిటీ వేసి దాదాపు రెండు సంవత్సరాలు కావస్తున్నా నేటికీ నివేదిక తీసుకోక పోవడం శోచనీయం.కావున వెంటనే %ూ=జ% నివేదిక తెప్పించుకొని అందరికీ ఆమోదయోగ్యమైన ఫిట్మెంట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. మీరు మీ అమూల్యమైన మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించినట్లైతే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎనగందుల శ్రీనివాస్,హైదరాబాద్ జిల్లా బాధ్యులు సి.హెచ్.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## హుజూర్ నగర్ ,కోదాడ నియోజకవర్గ లలో వరదల వల్ల నష్టపోయిన ప్రాంతాలను కేంద్ర విపత్తు నిర్వహణ అంచనా నిపుణుల బృందాం సందర్శించినారు

హుజూర్ నగర్ డిసెంబర్ 4 నిజం చెపుతాం

ఏ ప్రదీప్ కుమార్ నేతృత్వంలో ఈరోజు సందర్శించారు. కోదాడ నియోజకవర్గంలోని తొగరాయి, హుజూర్నగర్ నియోజకవర్గంలోని బూరుగడ్డ ,చౌటపల్లి ,మఠంపల్లి ప్రాంతాలలో వరదల వల్ల కొట్టుకుపోయిన ట్యాంకులను, రోడ్లను బృందం పరిశీలించారు. హుజూర్నగర్ నందు బూరుగడ్డ గ్రామంలో గల నల్లచెరువు ట్యాంకును, చౌటపల్లిలోని ఊర చెరువు ట్యాంకులు ,మఠంపల్లి లోని మామిళ్ళ చెరువును బృందం పరిశీలించారు. వరదల వల్ల జరిగిన నష్టాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ సభ్యులకు వివరించారు. బూరుగడ్డ లోని నల్లచెరువు తెగిపోవడం వలన 1570 ఎకరాలలో పంట నష్టం సంభవించిందని సుమారు 360 ఎకరాలు వరదల వల్ల కొట్టుకుపోయాయని అగ్రికల్చరల్ ఏవో వివరించారు. ఈ పర్యటనలో ఆర్ అండ్ బి ఈ సీతారామయ్య, ఆర్డీవో కోదాడ సూర్యనారాయణ, ఆర్డిఓ హుజూర్నగర్ శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ హుజూర్నగర్ శ్రీనివాస్ రెడ్డి, ఇరిగేషన్ డి ఈ రామకిషోర్ ,ఆర్ అండ్ బి డి పవన్ ,తాసిల్దార్ పద్మ, హుజూర్నగర్ తాసిల్దార్ కే నాగేందర్ స్వామి అధికారుల సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్టి. ఎస్. డి. ఎఫ్. విధుల నుండి మూడు కోట్ల రూపాయల బిటి రోడ్డు పనులు ప్రారంభం.

మూసి ఒడ్డు తండ నుంచి – రామకృష్ణ తండా వరకు.

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశానుసారం.

బిటి రోడ్డు నిర్మాణపనులను ప్రారంభించిన.

మండల కాంగ్రెస్ పార్టీఅధ్యక్షుడు కొణతం చిన్న వెంకటరెడ్డి.

నేరేడుచర్ల డిసెంబర్ 5 ( నిజం చెపుతాం న్యూస్):నేరేడుచర్ల మండల పరిధిలోని మంచి ఒడ్డు తండా నుంచి రామకృష్ణ తండా వరకు బి.టి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం.ఎస్టీ. ఎస్. డి. ఎఫ్ . నిధులనుండి మూడు కోట్ల రూపాయలతో బిటి రోడ్డు నిర్మాణ పనులు శాంక్షన్ చేయించన భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారి సహ కారంతో రోడ్డు పనులు ముసి ఒడ్డు తండా నుంచి రామకృష్ణ తండా వరకు బీటి రోడ్డు పనులు మొదలుపెట్టిన కాంట్రాక్టర్ రోడ్డు పనులను ప్రారంభించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొణతంచిన్న వెంకట్ రెడ్డి.రోడ్డు రెండువైపులా జెసి.బి. తో ముళ్ళ చెట్లను రోడ్డు గుంతలను పనులు చేపట్టారు ఈ రోడ్డు ముసి ఒడ్డు తండా రామకృష్ణ తండా జగన్ తండా పులగం బండ తండా గిరిజన ప్రజలు ఉత్తమ్ కుమార్ రెడ్డికి అభినందనలు జేజేలు తెలిపారు ..గత బి.ఆర్.ఎస్ .పార్టీపాలకులు ఈ రోడ్డుని ఎన్నిసార్లు శాంక్షన్ చేయించామని గత బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఎన్నిసార్లుకోరిన సాంక్షన్ చేయలేకపోయారు .హుజూర్నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గిరిజన వాసుల కోరిన వెంటనే రోడ్డు శాంక్షన్ చేయించి నిర్మాణంపనులు ప్రారంభించారు.ఈకార్యక్రమంలోఎస్టీ సేల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమావత్ పాండుా తదితరులు పాల్గొన్నారు

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి తమిళనాడు రాష్ట్ర మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య వర్ధంతి



**- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కబడ్డీ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు లేళ్ల వెంకటరెడ్డి మండల ఆర్యవైశ్య నాయకులు**

డిసెంబర్ 4 (నిజం చెపుతాం న్యూస్): వైరా ప్రతినిధిజూలూరుపాడు వైరా నియోజవర్గం జూలూరుపాడు మండలంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి తమిళనాడు రాష్ట్రం మాజీ గవర్నర్ శ్రీ కొణిజేటి రోశయ్య వర్ధంతి సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కబడ్డీ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు లేళ్ల వెంకటరెడ్డి చీమకుర్తి కేశవరావు,జూలూరుపాడు మండల ఆర్యవైశ్య నాయకులు మహంకాళి కృష్ణ పెండ్యాల సత్యనారాయణ,కొదమరి మల్లికార్జునరావు,చిట్లూరి మహేష్ బాబు,వేముల నాగేశ్వరరావు,ధూప కుంట్ల బుజ్జి,వందనపు సత్యనారాయణ,గుండా వెంకన్న,పెండ్యాల నగేష్, మరియు జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్, ఉద్యమకారుడు వేల్పుల నరసింహారావు,ధరావత్ రాంబాబు,మాడుగుల నాగరాజు,కంచర్ల హరీష్,రామ్ శెట్టి నాగేశ్వరరావు, పోతురాజు నాగరాజు,మంద దేవేందర్,వేల్పుల ముఖేష్ తదితరులు పాల్గొని ఆ మహనీయుడికి ఘన నివాళు లర్పించడం జరిగింది.

# బోనకల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గా నిమ్మతోట జనప్రియ కుమార్ గెలుపు...

**- వైస్ ప్రెసిడెంట్ గా పిల్లి రాహుల్... ఎన్నిక**



బోనకల్, డిసెంబర్ 4 .నిజం చెపుతాం: బిజనప్రియ కుమార్ మండల పరిధిలోని చిరునోముల గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకుడు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన జనప్రియ కుమార్ కు పీసీసీ సభ్యుల పైడిపల్లి కిషోర్ కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు, మాజీ జెడ్పిటిసి సభ్యులు మోదుగు సూధీర్ బాబు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కర్నాటి రామకోటేశ్వరరావు, పలువురు మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు యువజన నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.బి

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి.. పోలీస్ శాఖ..



కరకగూడెం, నవంబర్ 4(నిజం న్యూస్): సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీస్ లు తెలిపారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాలతో, స్థానిక ఎస్సై రాజేందర్ సూచనలు పాటిస్తూ బట్టుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని వీరాపురం క్రాస్ రోడ్ వద్ద ఉన్న కస్తూరిబా గాంధీ పాఠశాలలో హెడ్ కానిస్టేబుల్ కృష్ణమోహన్, పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో విద్యార్థులకు, గంజాయి, గుడుంబా, గుట్కా, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రజలు మోసపూరిత ఫోన్ కాల్లకు నమ్మి మీ దగ్గర ఉన్న ఆధార్ కార్డు, ఓటీపీలు ఎవరికి చెప్పొద్దని అలా చెప్పినట్లయితే మీ ఖాతా నుంచి డబ్బులు మాయమైతాయని మీ ఖాతా నుంచి డబ్బులు పోతే 1930 కాల్ చేస్తే సైబర్ పోలీసులు మీ ఖాతాలపై ప్రత్యేకంగా నిఘా ఉంటుందని అప్రమత్తంగా ఉంటూ సైబర్ మోసాలకు దూరంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ శ్రీదేవి, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, పోలీస్ సిబ్బంది, సింహాచలం, రమేష్, రాజు, అశోక్, రాంబాబు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# యువజన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా కంచర్ల హరీష్ ఎన్నిక



నా విజయానికై కృషిచేసిన ప్రతీ కార్యకర్తకు ప్రత్యేక కృతజ్ఞతలుడిసెంబర్ 4 (నిజం చెపుతాం న్యూస్): వైరా ప్రతినిధివైరా నియోజకవర్గంలోని జూలూరుపాడు మండలం యువజన కాంగ్రెస్ పార్టీ జూలూరుపాడు మండల అధ్యక్ష బరిలోకి ఆన్లైన్ ఓటింగ్ ద్వారా జరిగిన ఎన్నికలలో విజయం సాధించిన కంచర్ల హరీష్ సందర్బంగా తనను అన్ని విధాలుగా ప్రోత్సహించిన జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు యువకులకు ప్రత్యేక కృతజ్ఞతలు ఈ విజయం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలందరి విజయం అని నాపై నమ్మకంతో నా విజయానికి కృషి చేసిన ప్రతీ ఒక్క కాంగ్రెస్ కార్యకర్తకి, నాయకులకు పేరు పేరునా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

# న్యాయమైన డిమాండ్ల పరిష్కరించేంతవరకు నిష్క్రమించం - జిల్లా ఉపాధ్యక్షులు జయబాబు

**- మండల విద్యాధికారిణికి సమ్మె నోటీస్ అందించిన -సమగ్ర శిక్ష, కేజీబీవీ ఉద్యోగులు.**

కరకగూడెం,డిసెంబర్ 04(నిజం న్యూస్): కరకగూడెం మండల విద్యాశాఖలో పనిచేస్తున్నటువంటి క్లస్టర్ రిసోర్స్ పర్సన్(సి ఆర్ పి), కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారి శ్రీమతి జి.మంజులకు సమ్మె నోటీస్ అందించిన మండల సమగ్ర శిక్ష ఉద్యోగుల. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పోలేబోయిన జయబాబు మాట్లాడుతూ రాష్ట్ర సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం పిలుపుమేరకు మా న్యాయమైన డిమాండ్ల పరిష్కరించాలని డిసెంబర్ 6,7 తేదీలలో జిల్లా కేంద్రాలలో జరిగే రిలే నిరాహార దీక్షల సందర్భంగా ఈరోజు మండల విద్యాధికారినికి సమ్మె నోటీస్ ఇవ్వడం జరిగింది. రిలే దీక్షల అనంతరం ప్రభుత్వం చర్చలకు పిలవకపోతే డిసెంబర్9 నుండి మెరుపు సమ్మెకు వెళ్తున్నామని హెచ్చరించారు. రాష్ట్ర సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం( టీఎస్ ఎస్ యు) పిలుపు మేరకు రాష్ట్రంలోనే అన్ని జిల్లా కేంద్రాలలో 6,7 తేదీల్లో జిల్లా కేంద్రాలలో రెండు రోజులు రిలే నిరాహార దీక్షలు చేస్తూ చర్చలకు ప్రభుత్వం దిగిరాకపోతే డిసెంబర్ 9 నుండి రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర శిక్ష ఉద్యోగుల అందరూ సమ్మెకు వెళ్తున్నామని ఉద్యోగులందరూ కదిలి రావాలని పిలుపునివ్వడం జరిగింది. ప్రభుత్వం సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేసి తక్షణమే పే స్కేల్ అమలు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు డి గురవయ్య, ప్రధాన కార్యదర్శి విష్ణుమూర్తి, మండల మహిళా వర్కింక్ ప్రెసిడెంట్ వసుధ(కేజీబీవీ), కోశాధికారి



విజయ కుమారి, టీచర్స్(కేజీబీవీ) సంధ్య, ప్రవీణ సీఆర్పీలు సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నందినమ్మ జన్మదిన వేడుకలు..

**- నందినమ్మ మా తలైవి మా తల్లివి ప్రస్తుత తరానికి తను ఒక స్ఫూర్తిదాయక నాయకురాలు**

బోనకల్: డిసెంబర్ 4.నిజం చెపుతాం: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క సతీమణి, అమ్మ ఫౌండేషన్ చైర్మన్, జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక మండల కేంద్రంలో బుధవారం నాడు, సీనియర్ నాయకులు పైడిపల్లి కిషోర్ కుమార్, బీపీ నాయక్, కర్నాటి రామకోటేశ్వరరావు, చేబ్రోలు వెంకటేశ్వర్లుల సంయుక్త ఆధ్వర్యంలో వందలాదిమందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.మండల కాంగ్రెస్ కమిటీ నాయకులతో కలిసి వృద్ధాశ్రమంలో , ఖమ్మం బోనకల్ కూడలి లో భారీ అన్నదాన కార్యక్రమంతో పాటు కేక్ కట్ చేసి పలువురికి స్వీట్ లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా బీపీ నాయక్ మాట్లాడుతూ ప్రతిరోజు సేవా కార్యక్రమాలు చేస్తూ, పేద ప్రజలకు ఎల్లప్పుడూ అండగా అందుబాటులో ఉంటూ మా అందరికీ తల్లి సమానురాలైన నందిని విక్రమార్క జన్మదిన వేడుకలు నిర్వహించుకోవడం అత్యంత సంతోషంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మండల అధ్యక్షులు గాలి దుర్గారావు, గ్రామ శాఖ అధ్యక్షులు మరీదు శ్రీను, మాజీ సర్పంచ్ సైదా నాయక్, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ కమిటీ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ సభ్యులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, భట్టి,నందినమ్మ అభిమానులు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# సోషల్ మీడియా టీంమ్ ఆధ్వర్యంలో నందిని జన్మదిన వేడుకలు

బోనకల్, డిసెంబర్ 4. నిజం చెబుతాం: తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి,మధిర శాసనసభ సభ్యులు మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని పుట్టినరోజు సందర్భంగా మండలం కేంద్రంలో గల వృద్ధాశ్రమంలో జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ, మీడియా. సోషల్ మీడియా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.నందిని పుట్టినరోజు సందర్భంగా బ్రెడ్డు,పళ్ళు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సోషల్ మీడియా కో ఆర్డినేటర్ వేలాద్రి మాట్లాడుతూ నిరంతరం సామాజిక సేవా కార్యక్రమాలు చేసే భట్టి సతీమణి నందినమ్మ జన్మదిన వేడుకలు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. సహాయ కార్యదర్శి గౌతమ్ మాట్లాడుతూ, నంది నమ్మకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఇలాంటి సేవా కార్యక్రమాలు ముందు ముందు కొనసాగిస్తామని తెలియపరిచారు, ఈ కార్యక్రమంలో షేక్ బడే,షేక్ బాజీ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.



# బంగ్లాదేశ్ హిందువుల పై దాడులు అమానుషం:వై ఎస్ ఆర్.






మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ డిసెంబర్ 4 ( నిజం చెబుతాం )భాగ్యనగర్ హిందూ ఐక్య వేదిక ఆధ్వర్యంలో బంగ్లాదేశ్ హిందువులపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమంలో బీజేపీ మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జీ ఏనుగు సుదర్శన్ రెడ్డి,ఈ సందర్భంగా వైఎస్ఆర్ స్పందప్రపంచంలో హిందూయేతర మతస్తుల అన్ని విషయాల్లో స్పందించి మానవ హక్కులు,అహింస పాఠాలు వల్లెవేసే కాంగ్రెస్ కమ్యూనిస్టు మేధావులు బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న అత్యంత పాశవికమైన దాడులపై మాత్రం నోరు పెదపకపోవడం నీచమైన అంశం,బంగ్లాదేశ్ లో నిరుపేదల కడుపునింపిన ఇస్కాన్ కు చెందిన చిన్మోయ్ దాస్ ను అక్రమంగా అరెస్టు చేయడం వారి కుటిల నీతికే చెందింది.నోబెల్ శాంతి బహుమతి పొందిన వ్యక్తి నేతృత్వంలో ఉన్న దేశంలోనే శాంతికి విఘాతం కలగడం మంచిది కాదు.ఆఖరికి మానవ హక్కుల ఉల్లంఘనలకు పాల్పడుతూ కనీసం న్యాయవాదులను కూడా వాదించే అవకాశం ఇవ్వకుండా చేయడం బంగ్లాదేశ్ మతోన్మాదులకు చెల్లింది..ఇప్పటికైనా ఐక్యరాజ్య సమితి తో కలిసి బంగ్లాదేశ్ లో శాంతి స్థాపనకు పౌర సమాజం కృషి చేయాలి.

# గ్రామాల అభివృద్దే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

**- ఎమ్మెల్యే మేఘా రెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ డిసెంబర్ 04 (నిజం చెపుతాం) గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందుకెళ్తోందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు,గ్రామాల అభివృద్ధి కొరకు ప్రారంభిస్తున్న ఈ అభివృద్ధి పనులను తొందరలోనే పూర్తి చేస్తామని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు.బుధవారం రేవెల్లి మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యే మేఘారెడ్డి ప్రారంభించారు.మండలంలోని శానాయిపల్లి గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవనానికి శంకుస్థాపన చేసినా అనంతరం ఎల్లమ్మ గుడి చుట్టూ సీసీని ఏర్పాటకు పనులను ప్రారంభించారు.గౌరీదేవి పల్లి గ్రామంలో అంగన్వాడి నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసి గ్రామ పారిశుద్ధ కార్మికులను ను సన్మానించారు.నాగపూర్ గ్రామంలో ఆరోగ్య ఉపకేంద్ర నిర్మాణానికి శంకుస్థాపన అనంతరం కేజీబీవీ పాఠశాలకు సిసి రహదారి నిర్మాణాన్ని ప్రారంభించారు.సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేజీబీవీ పాఠశాలకు సిసి రోడ్డు నిర్మాణం ఎవరు



అడగకపోయినాప్పటికీ వర్షాకాలంలో ఇటుగా వచ్చినప్పుడు చూసి రోడ్డు నిర్మాణానికి ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే మేఘారెడ్డి తెలిపారు.అనంతరం కేజీబీవీ పాఠశాల విద్యార్థులతో కలిసి మాట్లాడారు.విద్యార్థులకు పాఠశాలలో గల వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు.పాఠశాల విద్యార్థులకు అందించే భోజనాన్ని ఆయన పరిశీలించారు భోజనంలో ఎలాంటి సమస్యలు రాకుండా చూసుకోవాలని నాణ్యమైన ఆకుకూరలు



కూరగాయలనే వాడాలని ఆయన ఉపాధ్యాయులకు సూచించారు.ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు తయారుచేసే భోజనాన్ని పరిశీలించారు.కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు మండల అధ్యక్షుడు వాడల పర్వతాలు సింగల్ విండో అధ్యక్షుడు అధ్యక్షుడు రఘు యాదవ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బాల్రెడ్డి సురేష్ గౌడ్ రాములు వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత

**- ఎమ్మెల్యే మేఘా రెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ డిసెంబర్ 04 (నిజం చెపుతాం)బుధవారం రేవల్లి మండలంలోని శానాయిపల్లి గ్రామంలో రూ. 20లక్షల వ్యయంతో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.అనంతరం,గౌరీదేవి పల్లి గ్రామంలో రూ. 8 లక్షల వ్యయం తో నూతనంగా నిర్మించనున్న అంగన్వాడీ భవనానికి శంకుస్థాపన చేశారు. అక్కడే ఉన్న చిన్నారులు, వృద్దులతో ఎమ్మెల్యే ఆప్యాయంగా మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం చేశారు.గౌరీ దేవి పల్లి లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే, రైతులకు సకాలంలో డబ్బులు ఖాతాల్లో పడుతున్నాయా లేదా అని ఆరా తీశారు.అదేవిధంగా, నాగపూర్ గ్రామంలో రూ.25 లక్షల వ్యయంతో నిర్మించిన ఆరోగ్య ఉప కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం రేవల్లి మండల కేంద్రం శివారు వద్ద ఉన్న రైతు వేదిక నుంచి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల వరకు సిసి రోడ్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.అంతకుముందు, ఖిల్లా ఘణపురం మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన అటవీ శాఖ కార్యాలయం వసతి గృహాలను ప్రారంభించారు. అదేవిధంగా, ఖిల్లా ఘనపురం మండలం దొంతికుంట



తండాలో గిరిజనుల ఆరాధ్య దైవమైన సేవాలాల్ మహారాజ్ సామూహిక భవన నిర్మాణానికి వనపర్తి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. గ్రామాలలో నూతన గ్రామ



పంచాయతీ భవనాలు, అంగన్వాడి కేంద్రాలు వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామని వివరించారు.డిపిఆర్ఓ సీతారామ్, పంచాయతీరాజ్ శాఖ ఇంజనీరింగ్ అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు ఎమ్మెల్యే వెంట ఉన్నారు.

## రేవల్లి మండల ప్రజలకు మరియు మిత్రులందరికీ పోలీస్ వారి విజ్ఞప్తి



రెవల్లి మండల రిపోర్టర్ 04 (నిజం చెపుతాం) మన రేవల్లి మండలంలో ఉన్నటువంటి డ్రైవర్లు, ప్రత్యేకంగా పబ్లిక్ రవాణా చేసేటటువంటి ఆటో, ట్రాక్టర్, బొలెరో, జీప్ మరియు ఇతర డ్రైవర్లు ఎవరైనా సరే చాలామంది వారు పదవ తరగతి పాస్ కానందున లేదా చదవకపోయినందున వారికి డ్రైవింగ్ లైసెన్స్ ఉండదు. అలా ఉండకపోవడం వలన వారికి చాలా ఇబ్బందులు కూడా ఎదురవుతున్నాయి కావున అటువంటి వారందరికీ ఒక సదావకాశం ఉంది. అదేంటంటే వారందరూ ఓపెన్ స్కూల్ ఎగ్జామ్ ద్వారా పాస్ అవుతే వారికి టెన్త్ క్లాస్ సర్టిఫికెట్ వస్తుంది. తద్వారా వారు చాలా సులభంగా డ్రైవింగ్ లైసెన్స్ పొందవచ్చు. అయితే మీ గ్రామాలలో మీకు తెలిసిన వారు గానీ ఎవరైనా ఉంటే అట్టి డ్రైవర్లు వారు ఇంతకు ముందు చదువుకొని ఉంటే అట్టి బోనఫైడ్ లేదా టి సి మరియు కులం సర్టిఫికెట్ ఆధార్ కార్డు రెండు ఫోటోలు తీసుకొని మన ఇక జడ్పీహెచ్ఎస్ హెడ్ మాస్టర్ గారిని కలిస్తే వారు ఓపెన్ స్కూల్ ఎగ్జామ్ కి వారితో అప్లై చేపిస్తారు . చివరి తేది 10.12.2024. కావున ప్రజలందరూ దీనిని ఒక సామాజిక బాధ్యతగా తీసుకొని మీ గ్రామాల్లో ఉన్నటువంటి అందరూ డ్రైవర్లకు ఈ సమాచారాన్ని అంధిస్తే వారికి అది చాలా సహాయపడుతుంది. అందరూ మీ గ్రామాల్లో గల డ్రైవర్లకు ఈ విషయం చేరవేయవలసిందిగా రేవల్లి మండల ఎస్ ఐ రాము తెలిపారు

## బ్యాంకింగ్ చట్టల సవరణ బిల్లు -2024 ఆమోదించినందుకు కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదములు



కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం డిసెంబర్ 4 (నిజం చెపుతాం న్యూస్) - చందూరి హన్మాండ్లు బీజేపీ కామారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి బ్యాంకింగ్ నిబంధనలలో గణనీయమైనా మార్పులకు ప్రతిపాదిస్తూ పార్లమెంటు శీతాకాల సమావేశాల సందర్భంగా మంగళవారం లోక్ సభలో ప్రవేశపెట్టిన బ్యాంకింగ్ చట్టాల(సవరణ ) బిల్లు - 2024 కు ఆమోదం లభించింది సవరణ బిల్లులో ప్రధానంగా బ్యాంక్ ఖాతాదారులు తమ సాధారణ అకౌంట్లతో పాటు పిక్స్ డ్ డిపాజిట్ ల కోసం ఇకపై నలుగురు నామినీలను ఎంచుకోవచ్చు ఇప్పటివరకు బ్యాంక్ అకౌంట్ల కు ఒకరినీ మాత్రమే నామినిగా వీలు ఉండేది కోవిడ్ -19 మహమ్మారి సమయంలో తలెత్తిన సమస్య కారణంగా ఖాతాదారుడు మరణించిన తర్వాత నిధుల పంపిణీ చేసే ప్రక్రియను మరింత సులభతరం చేసేందుకు వీలుగా ఆర్థిక మంత్రిత్వ శాఖ ఈ మార్పును తీసుకొచ్చింది దీంతోపాటు బ్యాంకులో డైరెక్టర్ షిప్ హోదా కోసం కనీస వాటా పరిమితిని పెంచేందుకు బిల్లు ప్రతిపాదించింది ప్రస్తుతం ఇది 5 లక్షలు ఉండగా, ఇది దాదాపు 60 ఏళ్ల క్రితం నిర్దేశించారు తాజా బిల్లులో దీన్ని రూ. 2 కోట్లకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు మన చట్టబుద్ధమైన ఆడిటర్ల వేతనాన్ని నిర్ణయించడంలో బ్యాంకులకు ఎక్కువ స్వేచ్ఛను ఇస్తుందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ అన్నారు అలాగే ఇక మీదట డిపాజిటర్లు నలుగురు ఎంచుకునే అవకాశం ఇస్తున్నామన్నారు

## నామినేటెడ్ పదవులలో యాదవులకు స్థానం కల్పించాలి

**- గనవేని మల్లేష్ యాదవ్**



జగిత్యాల జిల్లా, డిసెంబర్ 04(నిజం చెపుతాం)ప్రభుత్వ నామినేటెడ్ పదవులలో యాదవులకు స్థానం కల్పించాలని యాదవ సంఘం అడహాక్ కమిటీ జిల్లా అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్ యాదవ సంఘం జిల్లా ముఖ్య సలహాదారు కొలుముల రమణ యాదవ్ అన్నారు..బుధవారం బీర్ పూర్ మండలంలోని కొల్వాయి గ్రామంలో యాదవ సంఘ సభ్యులతో సమావేశం అయ్యి జనాభా థమాషా ప్రకారం యాదవులకు చెందాల్సిన హక్కులు,యాదవ సమస్యలు యాదవుల ఐక్యత, తదితర విషయాల గురించి పలు నిర్ణయాలు తీసుకున్నారు అనంతరం సంఘ సభ్యత్వాలు గురించి వివరించగా సంఘ సభ్యులు మొత్తం 75 మంది సంఘ సభ్యత్వం తీసుకోగా వారికి సభ్యత్వ రసీదులను అందించిన మల్లేష్ యాదవ్ రమణ యాదవ్ లు.ఈకార్యక్రమంలో
యాదవ సంఘ అడహాక్ కమిటీ ఇంచార్జి లు చల్ల లక్ష్మణ్ యాదవ్, కొమురెల్లి యాదవ్, నరిగే తిరుపతి యాదవ్ పాల్గొన్నారు.

## భోజనం సూపర్ వైజర్లు తిన్న తర్వాతే విద్యార్థులకు వడ్డించాలి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



ఉమ్మడి మహబూబ్ నగర్ డిసెంబర్ 04 (నిజం చెపుతాం)బుధవారం కలెక్టర్ రేవల్లి మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలతో పాటు, తల్పునూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రం, ను ఆకస్మికంగా సందర్శించారు.కేజీబీవీలో వంట సామాగ్రిని భద్రపరిచిన గదిని తనిఖీ చేసిన కలెక్టర్ రిజిస్టర్లను పరిశీలించారు.స్టాక్ వచ్చినప్పుడు రిజిస్టర్ లో ఎంట్రీ చేయాలని చెప్పారు. విద్యార్థుల సమక్షంలోనే స్టాక్ ను దించుకోవాలని సూచించారు. వంట సామాగ్రి కి సంబంధించిన వస్తువులు ఎక్స్పైరి డేట్ తప్పనిసరిగా చెక్ చేయాలని చెప్పారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.కలెక్టర్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం ముందుగా సూపర్ వైజర్లు తిన్న తర్వాతే విద్యార్థులకు వడ్డించాలని సూచించారు. ఒకవేళ ఆహారం రుచికరంగా లేకపోతే తిరిగి మళ్ళీ వండి విద్యార్థులకు వడ్డించాలని చెప్పారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని సూచించారు. తల్పునూరు జెడ్పి పాఠశాలలో విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా తలుపులు, కిటికీలు, గేట్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ ను ఆదేశించారు. పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణానికి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.

## వరి ధాన్యం కేంద్రంలో ప్యాన్లు ఏర్పాటు చేయాలి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



ఉమ్మడి మహబూబ్ నగర్ డిసెంబర్ 04 (నిజం చెపుతాం)వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులు తెచ్చిన ధాన్యంకు నిర్దేశించిన తేమ శాతం వచ్చిన వెంటనే తూకం వేసి లోడ్ చేయాలని కలెక్టర్ సూచించారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రైతులు పీపీసీ కి ధాన్యం తెచ్చిన తర్వాత రిజిస్టర్ లలో ఎంట్రీ చేయాలని, తూకం వేసిన తర్వాత తప్పకుండా ట్యాబ్ ఎంట్రీ కూడా చేయాలని సూచించారు. మండలంలోని ప్రతి సెంటర్లో కూడా ఇదే విధంగా అన్ని రిజిస్టర్లు మెయింటైన్ చేయడంతో పాటు తాలు లేకుండా చేసేందుకు ఫ్యాన్లను కూడా అందుబాటులో ఉంచాలని ఏపీఎంకు సూచించారుజెడ్పి సీఈవో యాదయ్య, డిపిఆర్ఓ సీతారాం,రేవల్లి తహసిల్దార్ లక్ష్మీదేవి, ఎంపీడీవో నరసింహారెడ్డి, ఉపాధ్యాయులు సిబ్బంది, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## చదువు శాపమా..? లేక లోపమా...?



కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం డిసెంబర్ 3 (నిజం చెపుతాం న్యూస్) గత కొన్ని రోజులుగా కార్పొరేట్ కళాశాలలో విద్యార్థులు వరసగా మరణాలకి గురవుతున్నారు దీనికి కారణం ఎంటి...!ఇధి లోపం మా...? లేక నిర్లక్ష్యమా...?దీనికి సమాధానం ప్రభుత్వాలు చెబుతాయా....?లక కార్పొరేట్ కళాశాలలు చెబుతాయ....?లేదా విద్యార్థులు తల్లిదండ్రులు చెప్తారా... కళాశాలలో విద్యార్థి చనిపోతే కోటి రూపాయలు ఎక్స్రేషియా ఆ విద్య సంస్థనే భరించాలి అలాంటి చట్టాన్ని విద్యాహక్కు చట్టంలో పొందుపరచాలి..!కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విషయం పైన స్పష్టమైన నిర్ణయాన్ని తీసుకోవాలినీ"బీసీ సంఘం రాష్ట్ర యువజన కార్యదర్శి "తెలుగునాడు స్టూడెంట్ ఫెడరేషన్ నాయకుడు పుట్ట భాస్కర్ డిమాండ్...ఉన్నత చదువులు చదివి వారి భవిష్యత్తుని మంచి బాటలో వేసుకుంటారని తల్లిదండ్రులు అప్పుల పాలైనప్పటికీ వారి పిల్లలను హైదరాబాదులో ఉండే కార్పొరేట్ కళాశాలలో చదివిస్తుంటారు... కానీ ప్రతి ఏడాది ఎంతోమంది విద్యార్థులు కళాశాలల యొక్క మరియు విద్యా సంస్థలలో బాత్రూంలో హాస్టల్లో బలం మరణానికి పాల్పడుతున్నారు... ఇలా విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకోవడానికి గల కారణాలను మాత్రం ఏ ప్రభుత్వాలు ఏ తల్లిదండ్రులు ఏ విద్యాసంస్థలు గుర్తించలేకపోతున్నాయి.... మనకెందుకులే చనిపోయింది మన పిల్లవాడు కాదు కదా అనుకుంటూ కొందరి తల్లిదండ్రులు అనుకుంటున్నారు.....కానీ అలాంటి సమస్యతో వారి పిల్లలు కూడా చెప్పుకోలేక లలోపలేకుములిపోతున్నారనిఅర్థంచేసుకోలేకపోతున్నారు.... సమస్య వారి వరకు వస్తే గానీ వారికి ఈ విషయం అర్థం కావటం లేదు.... చదువు అనేది ఎప్పుడు కూడా నిర్బంధంలో ఉండకూడదు స్వచ్ఛమైన వాతావరణంలో ఆహ్లాదకరంగా విద్యను అందించాలి...కానీ హైదరాబాదులో ఉండే పెద్ద పెద్ద కళాశాలలో పెద్ద విద్యాసంస్థలు అన్నీ కూడా భవనాల్లో నిర్వహిస్తుంటారు పిల్లలు ఆడుకోవడానికి కనీసం ఆట స్థలాలు కూడా ఉండవు... విద్యార్థులని కనీసం గేటు దాటి బయట కూడా రానివ్వకుండా నిర్బంధ విద్యనుఅందిస్తుంటారు....అది చాలామంది విద్యార్థులకి నరకప్రాయంగా ఉంటుంది ఈ విషయాన్ని తల్లిదండ్రులకు చెప్పినప్పటికీని వారు వారి భవిష్యత్తు కోసంపట్టించుకోవటం లేదు.....అలా చాలాసార్లు చెప్పి చూసి విద్యార్థులు వారికి చదువు కంటే వారి భవిష్యత్తు కంటే చావే మేలుకొని అఘాయిత్యాలకు పాల్పడుతున్నారు...చదువు ఎప్పుడూ అయితే వ్యాపారంగా మారిపోయిందో అప్పుడు విద్యార్థులు బలిపశువులుగా మారిపోయారు.... వారి యొక్క తల్లిదండ్రులు కార్పొరేట్ విద్యాసంస్థలవారు చెప్పింది వింటూ గంగిరెద్దుల తల ఊపుతూ ఉన్నారు....! ఇది మారాలి....! ఇది మార్చడానికి ప్రభుత్వాలు కఠినమైన నిర్ణయాలు తీసుకుని విద్యాసంస్థల్లో విద్యార్థులు చనిపోతే వారి ప్రభుత్వానికి కోటి రూపాయల ఎక్స్రేషియా వచ్చే విధంగా చట్టాన్ని చేయాలి అలాగే కచ్చితంగా ర్యాంక్ వస్తుందని చెబుతూ అబద్ధాలు చెబుతున్న కార్పొరేట్ కళాశాలల పైన చట్టపరమైన చర్యలు తీసుకునే విధంగా విద్యా హక్కు చట్టంలో కటిన నిర్ణయాలను పొందుపరచాలి...! ఈ విషయం పైన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించకపోతే ఇంకా ఎంతో మంది విద్యార్థులను చదువు అనే కార్పొరేట్ భూతం బలి తీసుకుంటూనే ఉంటుంది.....ఒకసారి తల్లిదండ్రులు కూడా మనస్ఫూర్తిగా ఆలోచించాలని పిల్లలకు దేని పట్ల ఆసక్తి ఉందో వారికి అదే చేయిస్తే వారు ఉన్నతమైన స్థానానికి చేరుకుంటారని...! బిసి సంఘం %ఠ% తెలుగు నాడు సంఘం తరపున నేను కోరుకుంటున్నాను...!ఏది ఏమైనా ఇందులో భాగమైన ప్రతి ఒక్కరు ఒకసారి పున పరిశీలన చేసుకోవాలి లేదంటే కార్పొరేట్ చదువు ఇంకా ఎంతో మంది జీవితాలను కబళించి వేస్తుంది....! అల్లారు ముద్దుగా పెంచుకునే బిడ్డలను వారి తల్లిదండ్రులకు దూరం చేస్తుంది కన్నీటిని మిగులుస్తుంది...!

## అభయ ఆంజనేయస్వామి గుడి పునర్నిర్మాణానికి విరాళాల సేకరణ



మాడ్గుల డిసెంబర్ 4 (నిజం చెపుతాం): మండలంలోని సుద్దపల్లి గ్రామంలోని అభయ ఆంజనేయ స్వామి గుడి పునర్నిర్మాణానికి కమిటీ ఆధ్వర్యంలో బుధవారం గ్రామంలో విరాళాలు సేకరించారు.ఈ సందర్భంగా గుడి పునర్నిర్మాణానికి గ్రామస్తులు తమకు తోచిన ఆర్థిక సహాయాన్ని కమిటీ సభ్యులకు అందజేసినందుకు తాజా మాజీ ఎంపీటీసీ వెంకటయ్య ( చంటిబాబు) గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవరకొండ రాఘవులు, దేవరకొండ శ్రీనివాసులు, దేవరకొండ బిక్షమయ్య, మురుపోజు మాధవయ్య,ఎటె ల్లి ఈదయ్య, మాజీ ఉపసర్పంచ్ కొప్పుల శేఖర్ గౌడ్,తోట శ్రీనివాస్, ఐలఓని ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం పై చార్జిషీట్ విడుదల చేసిన: మాజీ ఎమ్మెల్యే జిల్లా అధ్యక్షురాలు అరుణతార



కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం డిసెంబర్ 4 (నిజం చెప్పుతాం న్యూస్) బిచ్కుంద మండలంలో జుక్కల్ నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 06 హామీలు, 66 మోసాలను తెలంగాణ ప్రజలకు నమ్మించి గొంతు కోసిన ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా తెలంగాణ ప్రజానీకానికి చేసిన 66 మోసాలను చార్జ్ షీట్ విడుదల చేయడం జరిగినది తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు హామీలు 66 మోసాలు చేసి.... తెలంగాణ ప్రజలకు మోచేతికి బెల్లం పెట్టి ఈ రోజు పరిపాలన సాగిస్తుంది ఈ పరిపాలన వ్యతిరేకంగా భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా చార్జి సీటు విడుదల చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా అధ్యక్షురాలు కుమారి అరుణ తార గారు,బిజెపి కామారెడ్డి జిల్లా జనరల్ సెక్రెటరీ రాము సేట్,4 మండల అధ్యక్షులు, మల్లికార్జున్ దేశాయ్ బిచ్కుంద,శివాజీ పటేల్ జుక్కల్,తెప్పవార్ తుకారాం మద్నూర్, నరేష్ నిజం సాగర్, బీజేవైఎం కామారెడ్డి జిల్లా సెక్రెటరీ శెట్టిపల్లి విష్ణు, బీజేవైఎం బిచ్కుంద మండల అధ్యక్షుడు బుడాల గంగారాజ్, బిజెపి మండల అధ్యక్షుడు ధనుర్ విఠల్, జుక్కల్ నియోజకవర్గం ఐటీ సెల్ కన్వీనర్ తమ్మేవార్ అజయ్ సెట్ తదితరులు పాల్గొన్నారు

## పురాతన అమ్మవార్ల దేవాలయ నిర్మాణానికి భూమి పూజ



**- చింతపల్లి వెంకటయ్య గౌడ్ సహకారం పట్ల కలకొండ గ్రామస్తుల హర్షం...**

మాడ్గుల డిసెంబర్ 04 (నిజం చెపుతాం) మాడ్గుల మండలంలోని కలకొండ గ్రామంలో పురాతన పోచమ్మ, ఈదమ్మ దేవాలయాల పునర్నిర్మాణానికి అదే గ్రామానికి చెందిన చింతపల్లి వెంకటయ్య గౌడ్ సొంత ఖర్చులతో నిర్మించేందుకు ముందుకు వచ్చి బుధవారం నాడు భూమి పూజ కార్యక్రమాలను నిర్వహించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.గ్రామంలో ఉన్న పోచమ్మ దేవాలయం, ఈదమ్మ దేవాలయం శిథిలావస్థకు చేరుకోగా వాటి పునర్నిర్మాణం కోసం శాస్త్ర యుక్తంగా పూజారుల సమక్షంలో అమ్మవార్ల విగ్రహాలను పక్కకు తీసి దేవాలయాల నిర్మాణం తదుపరి ఫిబ్రవరి నెలలో ప్రతిష్టించేందుకు ముహూర్తం ఖరార్ చేసినట్లు పూజారులు చెప్పారు.ఈ రెండు దేవాలయాల నిర్మాణానికి సుమారు 30 నుంచి 40 లక్షల వరకు ఖర్చు అవుతాయని ఈ మొత్తాన్ని చింతపల్లి వెంకటయ్య గౌడ్ సహకారంతో నిర్మించనున్నట్లు గ్రామస్తులు తెలిపారు.పురాతనంగా మారిన అమ్మవార్ల గుడులను నిర్మించే భాగ్యం దక్కినందుకు సంతోషంగా ఉందని వెంకటయ్య గౌడ్ చెప్పారు.

## శ్రీ చైతన్య కళాశాల మదీనాగూడ భారతిభవన్లో మరో కీచక లెక్చరర్ శివ



శేరిలింగంపల్లి, డిసెంబర్ 04 ( నిజం చెపుతాం ) : - ఈరోజు శ్రీ చైతన్య మదీనాగూడ భారతిభవన్లో మరో కీచక లెక్చరర్ శివ విద్యార్థులతో అసభ్యంగా మాట్లాడుతూ వ్యక్తిగత నెంబర్లు తీసుకొని స్నాప్ చాట్ లో అసభ్యంగా మెసేజీలు పెడుతూ మానసికంగా ఇబ్బంది పెట్టడంతో విద్యార్థులు సమాచారం మేరకు జనసేన పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇంఛార్జి డాక్టర్ మాధవరెడ్డి కాలేజీకి వెళ్లి సమస్య మీడియా దృష్టికి తీసుకెళ్లి పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ చేయడం జరిగింది. ఈ క్రమంలో లో మీడియాతో మాట్లాడుతూ %ణతీ%. మాధవ రెడ్డి ప్రిన్సిపాల్ జగన్నాథ్ మరియు శ్రీ చైతన్య యాజమాన్యం పై మండి పడ్డారు. "విద్యార్థులు ఒత్తిడికి గురి అవుతున్నారు, ఐతే ఏంటి?" అని ఏ మాత్రం బెరుకు లేకుండా సమాధానం చెబుతూ దానితోపాటు పక్కకి పిలిచి కాంప్రమైజ్ చేసే విధంగా యాజమాన్యం మాట్లాడనని పూర్తి గా ఖండించారు. విద్యార్థుల జీవితాలని డబ్బుతో కొనాలని ఈ యాజమాన్యం చూస్తోంది. ఎట్టిపరిస్థితుల్లో వారికి శిక్ష పడాలి అని డిమాండ్ చేశారు. అలాగే రూలింగ్ పార్టీ మ్మెల్యే అరికేపూడి గాంధీ కానీ విద్య శాఖామంత్రి రేవంత్ రెడ్డి కానీ ఇన్ని సంఘటనల జరుగుతుంటే ఏం చేస్తున్నారు అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో లో వివిధ డివిజన్ ప్రెసిడెంట్లు నాగ లక్ష్మి, హరి నాయక్, ఇందుమతి మరియు కోఆర్డినేటర్లు శ్రవణ్, రాహుల్, అనిత గారు పాల్గొనడం జరిగింది.

# కాంగ్రెస్ గ్యారంటీల గారడి...

## - 6 అబద్ధాలు... 66 మోసాలు...



గండిపేట్, డిసెంబర్ 4 (నిజం చెపుతాం): 2023 అసెంబ్లీ ఎన్నికలవేళ 100 రోజుల్లో 6 గ్యారంటీలు, ఏడాదిలో 66 వాగ్దానాలు, ఐదేళ్ల పదవీకాలంలో మేనిఫెస్టో హామీలను నెరవేరుస్తామని ప్రజలను మభ్యపెట్టి ఓట్లు దండుకొని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ పై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని బిజెపి పార్టీ హైదరాబాద్ సిటీ సెంట్రల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సందీప్ సాయి అన్నారు. పేరు గొప్ప... ఊరు దిబ్బ... అన్న చందంగా కాంగ్రెస్ పార్టీ తీరు ఉందని చెప్పారు. బిజెపి పార్టీ పిలుపు మేరకు నాంపల్లి నియోజకవర్గంలోని గుడిమల్కాపూర్ లో చార్జ్ షీట్ కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏడాది పాలనలో ఏ ఒక్క గ్యారెంటీని కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేదని, ఎన్నికల ప్రచారంలో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లికార్జున కర్గే, పిసిసి అధ్యక్షుడి హోదాలో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా కాంగ్రెస్ నేతలు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు డిక్లరేషన్లన్నీ నీటి మీద రాతలు అయ్యాయని ఆరోపించారు. ఎకరాకు 15000 రైతు భరోసా, రైతు కూలీలకు 12000 భృతి, రెండు లక్షల రైతు రుణమాఫీ, 500 వరి బోనస్ వాగ్దానాలు చేసిన కాంగ్రెస్ పార్టీ రైతులను మోసం చేసిందని పేర్కొన్నారు. అంతేకాకుండా మహాలక్ష్మి పథకం అంటూ మోసం చేసి ఆడబిడ్డలకు ప్రతినెలా 2500 ఇస్తానన్న పథకం ఏదని, 500 కే సిలిండర్ రాయితీ అని మహిళలను కూడా మోసం చేశారని బిజెపి హైదరాబాద్ సిటీ సెంట్రల్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ సుమంత్ చంద్ర తెలిపారు. అందరికీ 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు అని గృహ జ్యోతి పథకం అమలు కాలేదని చెప్పారు. అంతేకాకుండా నాలుగు లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తామని ఇప్పటికీ సంవత్సరము అయినా పునాదులు అయిన వేయలేదని వారు విమర్శించారు. అమరులకు 200 చదరపు గజాల భూమి ఇస్తామన్న కాంగ్రెస్ నాయకులు మాట తప్పారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం బిజెపి పార్టీ నాంపల్లి నియోజకవర్గం కన్వీనర్ పవన్ కుమార్ మాట్లాడుతూ ఐదు లక్షల వరకు విద్యా భరోసా కార్డు ఉత్తమాటలేనని, మండలానికి ఒక ఇంటర్నేషనల్ స్కూల్ హామీ అబద్ధమేనని చెప్పారు. వృద్ధులకు 4 వేల పెన్షన్ ఏ ఒక్కరికి నూతనంగా ఇవ్వలేదని ఆ పార్టీ నాయకులు రాహుల్ చంద్ర, భూజేందర్ లు అన్నారు, పేదలకు ఉచిత వైద్య ఆరోగ్య శ్రీ బకాయిలు ఆసుపత్రులకు అందని ద్రాక్షగా మారిందని ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి క్రాంతి కిరణ్ తెలిపారు. ఈ రకంగా ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తుందని వారు విమర్శించారు. బిజెపి పార్టీ నాయకులు అంబేద్కర్, దేవర వంశి, ముఖేష్, జనార్దన్ రావు, విజయానంద్, జగన్నాథ్ రాజ్, వినోద్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# భారత్ మాతాకీ జై




శేరిలింగంపల్లి, డిసెంబర్ 04 ( నిజం చెపుతాం ) : - అందరికీ నమస్కారం తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్లే కార్యక్రమంలో భాగంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ నిర్ణయం మేరకు తేదీ 5-12-2024 గురువారం నాడు ఉదయం10-00 గంటలకు శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇన్చార్జ్ రవికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి తహసిల్దార్ కి మీడియా ముఖంగా వినతి పత్రం అందజేసే కార్యక్రమం ఉంటుంది కావున రాష్ట్ర ,జిల్లా,కార్పొరేటర్స్,కంటెస్టెంట్ కార్పోరేటర్స్, డివిజన్ అధ్యక్షులు,డివిజన్ పదాధికారులు,మహిళా మోర్చా ,యువ మోర్చా, ఎస్సీ ,ఎస్టీ మోర్చా మొదలగు వారు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా మనవి. రవి కుమార్ యాదవ్ కార్యాలయం మసీదు బండ కొండాపూర్.

# రహమత్ నగర్ డివిజన్‌లో లబ్ధిదారులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను అందజేయనున్నారు



జూబ్లీహిల్స్ నియోజకవర్గం డిసెంబర్ 04 (నిజం చెప్పుతాం) జూబ్లీ హిల్స్ నియోజకవర్గం రహమత్ నగర్ డివిజన్‌లోని కమలా నగర్‌కు చెందిన లబ్ధిదారుల ఎప్పటి నుంచో ఎదురుచూస్తున్న డబుల్ బెడ్ రూం ఇళ్లు ఎట్టకేలకు రేపు అందజేయనున్నారు హైదరాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ఆధ్వర్యంలో దేవాదాయ గృహ నిర్మాణ శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇంచార్జి మంత్రి పొన్నాల ప్రభాకర్‌లు లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేయనున్నారు.ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ ఆర్ డి ఓ ఖైరతాబాద్ఎం ర్ ఓ రహమత్ నగర్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి కూడా పాల్గొంటారు కార్పొరేటర్ సీఎన్ రెడ్డి లబ్ధిదారులతో సమావేశమై జరగబోయే కార్యక్రమంపై చర్చించారు ఈ కార్యక్రమం అవసరమైన వారికి ఆశ్రయం కల్పించడం లక్ష్యంగా పెట్టుకుంది ఈ క్షణం కోసం లబ్ధిదారులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు పట్టాల పంపిణీతో ఎట్టకేలకు లబ్ధిదారులకు పట్టాలు దక్కనుంది.

# డంపింగ్ యార్డును పరిశీలించి,నూతన యంత్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే తెల్లం



భద్రాచలం డిసెంబర్ 4 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం పట్టణ పరిధిలోని మనుబోతులచెరువు సమీపంలోని పట్టణ"డంపింగ్ యార్డ్"ను పరిశీలించి.తడి చెత్తా-పొడి చెత్తకు సంబంధించిన నూతన అధునాతన యంత్రాలను స్థానిక మున్సిపల్ మరియు మండల నాయకుల సమన్వయంతో ప్రారంభించిన నియోజకవర్గశాసనసభ్యులు.ప్రజాసేవకులుతెల్లం వెంకటరావు,ఈ కార్యక్రమంలోపంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు,మండల నాయకులు రత్నం రమాకాంత్ బోగాల శ్రీనివాస్ రెడ్డి,అరికెల తిరుపతిరావు,పెద్దినేని శ్రీనివాస్,భీమవరపు వెంకటరెడ్డి,చేగొండి శ్రీనివాస్, లకావత్ వెంకటేశ్వర్లు, యూత్ నాయకులు ఆకుల వెంకట్, మాచినేని భాను,పుల్లగిరి నాగేంద్ర,కాపుల శ్రీను,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డివైఎఫ్ఐ నూతన కమిటీ ఎన్నిక...

## - అధ్యక్ష కార్యదర్శులుగా ఆదినారాయణ, సతీష్ బాబు



భద్రాచలం డిసెంబర్ 4 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ భద్రాచలం పట్టణ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం స్థానిక సాంబర్ ఆఫ్ కామర్స్ బిల్డింగ్ ఆవరణలో జరిగిన డివైఎఫ్ఐ విస్తృస్థాయి జనుల బాడీ సమావేశంలో 15 మందితో నూతన కమిటీని ఎన్నుకోగా పట్టణ అధ్యక్షులుగా ఆదినారాయణ కార్యదర్శిగా దారిశెట్టి సతీష్ బాబు కోశాధికారిగా వాకధాని మురళి తో పాటు 15 మంది నీ పట్టణ కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ సంఘం ఆధ్వర్యంలో యువతీ యువకులు ఎదుర్కొంటున్న సమస్యలపై డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరంతరంగా పోరాటం నిర్వహించేందుకు కార్యక్రమాలు రూపొందించుకుంటామని తెలిపారు. యువత గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిసలుగా మారకుండా ఒక చిన్న సంస్థల సహకారంతో పలు సామాజిక సేవా కార్యక్రమాలు రూపొందించి యువతను సత్మార్గంలో పెట్టేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. పాలకుల అవలంబిస్తున్న యువజన వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమిస్తామని పట్టణ వ్యాప్తంగా 20 వార్డులలో యువతీ యువకులు గుర్తించి స్థానిక కమిటీలను ఏర్పాటు చేస్తామని ఆ కమిటీల ద్వారా స్థానిక సంస్థల పరిష్కారం కోసం నిరంతరం కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వరూప గౌతమి, శ్రీ ప్రియ ప్రదీప్ శ్రీను రాజు పృథ్వి బాబు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి యోజన అభివృద్ధి ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు గడ్డం శ్రీరామ్...

## - జవాబు చేపల్లి.



భద్రాచలం డిసెంబర్ 4 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాద్రి యోజన అభివృద్ధి ఫోరంవ్యవస్థాపక అధ్యక్షుడు గడ్డం శ్రీరామ్ పిలుపుమేరకు డబుల్ బెడ్ రూమ్ ఆశావాహుల తో భద్రాచలంలోని తెలంగాణ హరిత హోటల్ లో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు గడ్డం శ్రీరామ్ మాట్లాడుతూ భద్రాచలంలో ఇవ్వబోయే డబుల్ బెడ్ రూమ్ విషయంలో ప్రజలకు ఏ నిబంధన మేరకు ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇస్తున్నారని వివరాలు తెలియజేయాలన్నారు.భద్రాచలం ఏజెన్సీ ఏరియా అలాగే ఇక్కడ ఎంతో కాలం నుంచి తరతరాలుగా జీవిస్తున్నటువంటి పేదలు వారి పిల్లలు ఉన్నారు మొదటగా వారిని పేద వారిగా గుర్తించాలని, వలస వచ్చిన వారు ఎంతో మంది ఉన్నారు వారికి ఈ ఏరియాలో ఆధార్ కార్డు మార్చకూడదు, అలాగే వారికి డబల్ బెడ్ రూమ్లు ఇల్లు ఇవ్వకూడదు, కరకట్ట పైన ఇళ్ల నిర్మాణం చేస్తే అక్రమంగా ఇళ్ల నిర్మాణం చేసిన వారి పైన చర్య తీసుకోకుండా వారికి డబల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించాలని అధికారులు చూడటాన్ని భద్రాద్రి యోజన అభివృద్ధి ఫోరం ఖండిస్తుందన్నారు. డబల్ బెడ్ రూమ్ ఇళ్లను ఏ నియమ నిబంధన ప్రకారం భర్తీ చేస్తున్నారో ఇక్కడున్న అధికారులు ప్రజా ప్రతినిధులు గ్రామసభ ద్వారా తెలపలన్నారు. భద్రాచలంలో పుట్టిన అర్హులైన పేదను గుర్తించి ఇంతకు ముందు ఇంటి స్థలం ఇందిరమ్మ పథకం ఇల్లు పొందని వారిని గుర్తించి ఆ పేదలందరికీ కూడా ఒక యూనిట్ గా చేసి వారి సంబంధించిన పేర్లను లక్కీ డిప్ ద్వారా గ్రామ సభలో నిర్ధారణ చేసి లబ్ధిదారుల ను నిర్ణయించాలని భద్రాద్రి యోజన అభివృద్ధి ఫోరం డిమాండ్ చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో భద్రాద్రి యోజన అభివృద్ధి ఫోరం మహిళా అధ్యక్షురాలు నక్క రత్నకుమారి, కార్యదర్శి శాంత కుమార్, కోఆర్డినేటర్ శివ, ఇస్రం రమేష్ బాబు, శ్రీనివాస్, వీరమని, అన్నకుమారి, కళ్యాణి,భవాని, వేణు, సాయి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్తాం కుంజా ధర్మా



భద్రాచలం డిసెంబర్ 4 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భారతీయ జనతా పార్టీ (బీజేపీ) భద్రాచలం నియోజకవర్గ స్థాయి సమావేశం భద్రాచలం బీజేపీ మండల అధ్యక్షులు ములిశెట్టి రామ్మోహన్ రావు అధ్యక్షతన భద్రాచలంలో జరిగింది.ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కుంజా ధర్మారావు,(ధర్మా) ప్రసంగిస్తూ ఎమ్మెల్యే, కాంగ్రెస్ ప్రభుత్వం వాగ్దానాలు, చేసిన హామీల అమలు అస్పష్టంగా ఉన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.మొదటగా భద్రాచలం నియోజకవర్గంలో గోదావరి వరదల వలన భద్రాచలం పట్టణంతో పాటు అనేక గ్రామాలు వరదముంపుకు గురవుతున్నాయని అక్కడ కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు తరలించి ఇల్లు కట్టిస్తాం అన్నారు.ఆ హామీ అమలు కాలేదు. గోదావరికి ఇరు ప్రక్కల కరకట్ట నిర్మాణం చేస్తాం అని రూ.1000 కోట్లు ప్రకటించారు.వాటికి ఎలాంటి చర్యలు తీసుకోలేదని వారు అన్నారు.అదేవిధంగా ఆంధ్రాలో కలిపిన 5 గ్రామపంచాయతీలను తిరిగి భద్రాచలం నియోజకవర్గంలో కలుపుతామని అన్న హామీ ఇంతవరకు అమలు కాలేదన్నారు.ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అయినా హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలులో ఆరు అబద్దాలుగా మిగిల్చారని ఎద్దేవా చేశారు.మహాలక్ష్మి పథకం కింద ఆడబిడ్డలకు ప్రతి నెల ఇస్తాం అన్న 2500 రూపాయల ఊసే ఇంతవరకు లేదు .రూ.500 కి గ్యాస్ సిలిండర్ పథకం అర్హులందరికీ ఇంకా అందలేదన్నారు.రైతు భరోసా క్రింద ప్రకటించిన రూ.15,000, రైతు కూలీలకి ప్రకటించిన భృతి రూ.12,000, క్వింటా వరికి బోనస్ రూ.500 పూర్తి బోగస్ వాగ్దానాలుగా మిగిలిపోయాయని, అలాగే అరకొరగా అమలు చేసిన రైతు రుణమాఫీ రూ.2,00,000 రైతులకి తీవ్ర అసంతృప్తిని మిగిల్చాయని అన్నారు.అలాగే గృహజ్యోతి పథకం కింద ప్రకటించిన 200 యూనిట్ల ఉచిత కరెంట్ అందరికీ అందక ఇంకా చీకట్లు నింపుతున్నాయని అన్నారు. నాలుగు లక్షల ఇందిరమ్మ ఇళ్ళు నిర్మిస్తామన్నారు కానీ ఇంతవరకు ఒక్క పునాది కూడా వేయలేదన్నారు.యువ వికాసం పథకం కింద విద్యార్థులకు ఇస్తాం అన్న ఐదు లక్షల, విద్యా భరోసా కార్డు ఉత్త మాటలు కింద మిగిలిపోయాయి. ఇంక వృద్ధులకు ఇస్తా అన్న నాలుగు వేల పెన్షన్ ఇంకా ఇవ్వలేదు, ఆస్పత్రులకి ఆరోగ్యశ్రీ బకాయిలు అందలేదు, పేదవాళ్ళకి ఉచిత వైద్య ఫలాలు ఇంకా దక్కలేదన్నారు.ఈ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ రేపటినుండి ప్రజా చైతన్య యాత్రలను, బైక్ ర్యాలీలను నిర్వహిస్తామని తెలిపారు.ఈ సమావేశంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పసుమర్తి సతీష్, సీనియర్ నాయకులు నిడదవోలు నాగబాబు, మండల ప్రధాన కార్యదర్శులు చెల్లుబోయిన వెంకన్న, ముత్యాల శ్రీనివాస్, జిల్లా యువ మోర్చా ప్రధాన కార్యదర్శి ములిశెట్టి నిఖిల్, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు పీసీ కేశవ్, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు ఎస్కే సమీరా, మండల ఉపాధ్యక్షులు అల్లాడ వెంకట సుబ్బారావు, సూరత్ సుదర్శన్, గడ్డం శ్రీహరి, యువ మోర్చ మండల అధ్యక్షులు అన్నెం సాయి లక్ష్మణ్, యువ మోర్చ జిల్లా కార్యదర్శి అన్నం హరీష్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు ముత్యాల చంద్రశేఖర్, మండల కార్యదర్శిలు వనమా వెంకన్న, తలసాని శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్ కి ఎంపికలో భాగంగా భద్రాద్రి జిల్లా పవర్ లిఫ్టింగ్

## - క్రీడాకారులు ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ తప్పనిసరి
## - భద్రాద్రి జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ జీవి రామిరెడ్డి.



భద్రాచలం డిసెంబర్ 4 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరగనున్న సీఎం కప్ 2024 లో పవర్ లిఫ్టింగ్ క్రీడాకారులు పాల్గొనుటకు తమ రిజిస్ట్రేషన్ ను ఆన్లైన్లో ఎంపిక చేసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ జివి రామిరెడ్డి తెలిపారు. ఈనెల 16వ తేదీన భద్రాచలంలోని అంబేద్కర్ సెంటర్ నందు గల సిటీ స్టైల్ జిమ్ ప్రాంగణంలో సీఎం కప్ కి ఎంపికా పోటీలలో భాగంగా జిల్లాస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా జనరల్ సెక్రెటరీ జీవీ రామిరెడ్డి తెలిపారు. ఈ పోటీలో పాల్గొనే క్రీడాకారులు జూనియర్ బాయ్స్ అండ్ జూనియర్ గర్ల్స్ 23 సంవత్సరాల లోపు మాత్రమే కలిగి ఉండాలి మరియు కేటగిరీలో పురుషులకు 5 కేటగిరీలు కలవు.66 %న్నె్ర,74 న్నె్ర, 83 న్నె్ర, 93 న్నె్ర 105 న్నె్ర% మహిళలకు 5 కేటగిరీలు కలవు 52 %న్నె్ర, 57 న్నె్ర, 63 న్నె్ర 69 న్నె్ర, 76 న్నె్ర%, కేటగిరీలు కలవు.రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు క్రింద ఉన్న ఆన్లైన్ లింకును ఓకే చేయగలరు కావున ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకున్న తర్వాత పవర్ లిఫ్టింగ్ లో ఆడదలిచినవారు ఇంకా పూర్తి వివరాలకు జిల్లా అధ్యక్షులు, భోగాల శ్రీనివాస్ రెడ్డి 9866451107 జిల్లా జనరల్ సెక్రెటరీ జీవీ రామిరెడ్డి,9966 588 688,జిల్లా వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శివ రామకృష్ణ ప్రసాద్,9493 421088,జిల్లా కోశాధికారి మహంతి వెంకటకృష్ణాజి 8639090580,జిల్లా జాయింట్ సెక్రెటరీ జి శోభన్ నాయక్, 6300062982 పూర్తి వివరాలకు ఈ నెంబర్లను సంప్రదించగలరు.

# ప్రభుత్వానికి ప్రజల పాణాల కంటే.. ఇసుక ర్యాంపులు ముఖ్యమా..

## - ప్రజా అభిప్రాయానికి వ్యతిరేకంగానే పాలకులు అధికారులు..




చర్ల డిసెంబర్ 4 (నిజం న్యూస్ ) ప్రభుత్వానికి ప్రజల ప్రాణాన్ని కంటే ఇసుక ర్యాంపులే ముఖ్యంగా ఇసుక తోలకాలలో కాంట్రాక్టర్ల కంటే అధికారులు ఎక్కువ చొరవ చూపుతున్నారనేది తేటతెల్లమవుతుంద ని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ చర్ల దుమ్ము గూడెం సబ్ డివిజన్ కార్యదర్శి ముసలి సతీష్ అన్నారు చర్ల మండలం కత్తిగూడెంలో ఈరోజు వెంకటాపురం నుంచి భద్రాచలం కు వెళ్లే బస్సులో ఒక మహిళ ప్రెగ్నెన్సీ నొప్పులతో బాధపడుతూ ట్రాఫిక్ జాములో ఇబ్బంది పడింది. ఇసుక లారీలు రోడ్లపై నిలిచిపోవడంతో అనేక వాహనాలకు ప్రజలకు ఇబ్బందిగా ఏర్పడిందని. ప్రభుత్వానికి ప్రజల ప్రాణాల కంటే ఇసుక ర్యాంపులే ముఖ్య మైందని. అధికారులు కాంట్రాక్టర్ల నిర్లక్ష్యమే కారణమని ఆయన అన్నారు గతంలో కూడా సీ కత్తిగూడెంలో ఇదే పద్ధతిలో వాహనాలు ఆగిపోతే ఎమ్మెల్యే తెల్ల%శీ% వెంకటరావుకి అధికారులకి మెజార్టీ ప్రజల అభిప్రాయాన్ని తెలియజేసినప్పటికీ. ప్రజాభిప్రాయాన్ని అధికారులు పాలకులు కాంట్రాక్టర్లకే పరిమిషన్లు ఇస్తున్నారని వారికి మద్ద తుగా వ్యవహరిస్తున్నార తేట త తెల్ల మైందని ఆయన అన్నా ఇసుక లారీలను రోడ్లపై నిలిపివేయకుండా రోడ్లు ఉండేటట్టు చూడాలని. ఏజెన్సీ ప్రాంతంలో అంబులెన్సు బస్సులు రవాణాకి ఇబ్బంది లేకుండా సమస్యను పరిష్కరించాలని కోరారు . ఇకపై ఇసుక లారీలు రోడ్లపై నిలిపితే ప్రజలతో పోరాటాలు ఉధృతం చేస్తామని అన్నారు కార్యక్రమంలో ఏఐటీఎఫ్ ఆల్ ఇండియా ట్రైబల్పురం జిల్లా నాయకులు గొంది ముయ్యన్న ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# అంగన్వాడీ చిన్నారులకు దుస్తులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే తెల్లం



భద్రాచలం డిసెంబర్ 4 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:చర్ల మండలంలోని మామిడిగూడెం గ్రామంలోని అంగన్వాడీ పిల్లలకు నూతన యూనిఫార్మ్ దుస్తుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై.చిన్నారులకు దుస్తులు అందజేసిన నియోజకవర్గ శాసనసభ్యులుతెల్లం వెంకటరావు.ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు సిబ్బంది మరియు చిన్నారులు ఎమ్మెల్యేకి పూలతో ఘనస్వాగతం పలకడం జరిగిందిఈ కార్యక్రమంలో.స్థానిక మండల నాయకులుచీమల మురళి, సత్యాలు, సీతాపతి బాబు మండల సంబధిత మరియు పంచాయతీ అధికారులు,అంగన్వాడీ టీచర్లు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్రోక్తంగా అయ్యప్ప స్వామి వారికి పంబా ఆరట్

## - శబరిమల నియమానుసారంగా తెలంగాణ శబరిమల భద్రాద్రి హరిహర క్షేత్ర అయ్యప్పకు పావన గోదావరి చక్రస్నానం.

భద్రాచలం డిసెంబర్ 4 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలంం శ్రీ స్వామియే శరణం అయ్యప్ప భద్రాద్రి హరిహర క్షేత్రం శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం లో మండల పూజలలో భాగంగాశబరిమలనియమానుసారం బుధవారం పంబా ఆరట్ ( స్వామి వారికి చక్ర స్నానం ) పావన గోదావరి తీరం లో నిర్వహించడం జరిగింది. ముందుగా ఆలయంలో లో ప్రాతః కాల అభిషేక పూజాది కార్యక్రమాలు నిర్వహించి అనంతరం శ్రీ శివన్ గురుస్వామి వారి అస్సిసులతో వేల సంఖ్యలో అయ్యప్పమాల స్వీకరించిన స్వాములు,భక్తులు పాల్గొనగా భద్రాద్రి పుర వీధుల గుండా అయ్యప్ప స్వామి శరణు ఘోష, నామ స్మరణ తో పవిత్ర గోదావరి నదికి చేరుకొని ఆలయ నంబూద్రి అరుణ్ రామచంద్రన్ నేతృత్వంలో స్వామి వారికి నది తీరంలో గోదావరి జల అభిషేకాలు,చక్ర స్నానం కనులవిందుగా నిర్వహించారు. తెల్లవారుజామున 4:30 గంటల నుండి మాల స్వీకరణకు, ఇరుముడి కట్టుకొనుటకు వచ్చిన స్వాముల తో ఆలయ ప్రాంగణం పండుగ శోభను తలపించగా భద్రాద్రి హరిహర క్షేత్రం శ్రీ




అయ్యప్ప స్వామి వారి దేవాలయం నుండి 8:30 గంటలకు ప్రారంభమైన తీరు వీధిసేవలో వేళా సంఖ్యలో అయ్యప్ప స్వాములు పాల్గొనగా పట్టణ వాసులు భక్తి శ్రద్ధాలతో వారివారి దుకాణ సముదాయాల ముందు, గృహములముందు అయ్యప్ప స్వామికి హారతులిచ్చి అయ్యప్ప స్వామీ వారి దర్శనం చేసుకొని సేవలో పాల్గొన్న అయ్యప్ప మాల ధరించిన స్వాములకు మంచినీరు, పళ్ళు, పానీయాలు అందించి ఆనందంలో తన్మయం చెందినవారు నేటి కార్యక్రమానికి యర్రంశెట్టి శ్రీనివాసరావు,నాగలక్ష్మి దంపతులు (ఓంకార్ శ్రీను స్వామి)పూల అలంకరణ,నాయుడు రామమోహన్,విజయలక్ష్మీ దంపతులు, అభిషేక సామాగ్రి,జి.ఎన్.వి.జనార్ధన్ సూర్యకుమారి దంపతులు, బాణసంచా సమకూర్చినారు. అనంతరం మధ్యాహ్నం



ఆలయ ప్రాంగణం నిత్య బుధవార అన్నప్రసాద వితరణలో భాగంగా శ్రీ శివన్ గురుస్వామి అస్సిసులతో భద్రాచలం వాస్తవ్యులు కొవ్వూరి సత్యనారాయణ స్వామి, విజయ దంపతులు, కందుల ప్రసాద్ స్వామి శారద దంపతులు,దీకొండ రాజకుమార్ స్వామి, వెంకటేశ్వరి దంపతుల, సహకారంతో సుమారు 2000 మందికివివిధ ప్రాంతాల్లో ఉన్న 25 మందికి అన్నప్రసాద పాకెట్స్ అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యుల, ఆలయ గురుస్వాములు, వివిధ ప్రాంత నుంచి విచ్చేసిన గురుస్వాములు పాల్గొన్నారు. సుమారు 100 మంది భక్తులు మాల ధారణ చేసుకోగా సంఖ్యలో పదునెట్టాంబడి అధిరోహించి ఇరుముడి సమర్పణ చేసినారు ఆలయ అధక్షులు ఈ సందర్భంగా కార్యక్రమానికి సహకరించిన దాతలకు పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపి అందరికి ఆ హరిహర సుతుని కరుణా కటాక్షాలు కలగాలని కోరుకున్నారు

# సమగ్రశిక్షా అభియాన్ ఉద్యోగులు ఈ నెల 9నుండి నిరవధిక సమ్మె



చెన్నారావుపేట్ రిపోర్టర్ డిసెంబర్ 4(నిజం చెపుతాము ) చెన్నారావుపేట మండల కేంద్రంలోని ఎం.ఆర్.సి. కార్యాలయంలో మండల సమగ్రశిక్షా అభియాన్ జాక్ ఉద్యోగులు సమస్యల పరిష్కారం కోసం మండలవిద్యాశాఖాధికారి బైరి సరళ మేడం కు సమ్మె నోటీస్ ను అందజేయడం జరిగింది.అనంతరం జాక్ ప్రెసిడెంట్ యాదగిరి మాట్లాడుతూ సమగ్రశిక్షా అభియాన్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ,మినిమం టైం స్కేల్,ఉద్యోగికి జీవిత బీమా,ఆరోగ్య బీమా తదితర డిమాండ్లతో ఈ నెల 6,7 తేదీలలో జిల్లా కేంద్రంలో ధర్నా చేస్తామన్నారు.అప్పటికి ప్రభుత్వం నుండి స్పష్టమైన హామీ రాని పక్షంలో ఈ నెల 9 నుండి సమ్మె చేపడుతామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల సమగ్రశిక్షా అభియాన్ ఉద్యోగుల జాక్ ప్రెసిడెంట్ నర్మెట్ట యాదగిరి, జనరల్ సెక్రటరీ పోరిక సుజాత మరియు ఎస్.ఎస్.ఏ.జాక్ సభ్యులు స్వప్న,అశోక్,సంపత్,స్వామి,బాలు,శిల్ప,ఇందిరా,ఉమా, సరితా,భార్గవి,స్వప్న,కమలా, సుమలత,రాజ్యాలక్ష్మి ,పల్లవి,తేజస్విని తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం పోలీస్ కమీషనరెట్ ఏర్పాటు చేసిన పోలీస్ స్టాల్ ను సదర్శించిన సీఎం రేవంత్ రెడ్డి

రామగుండం డిసెంబర్ 4. (నిజం చెపుతా%శీ%) తెలంగాణ రాష్ట్రం లో మొదటసారిగా రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో “పల్లె నిద్ర” కార్యక్రమం నిర్వహిస్తూ.. ప్రజలతో మమేకం అవుతూ ప్రజల వద్దకే వెళ్లి వారి సమస్యలు తెలుసుకొని చట్టపరిది లో పరిష్కారం చేస్తూన్న వివరాలు,తీసుకొంటున్న చర్యలు వివరించారు.ఆపరేషన్ గరుడ పేరు తో నేర,చట్ట వ్యతిరేక కార్యకలాపాల నియంత్రణ కోసం “ఆపరేషన్ గరుడ” ప్రారంభం చేసి డ్రోన్ లతో పట్టణం లో పెట్రోలింగ్ నిర్వహిస్తు అసాంఘీక శక్తుల నిర్మూలనకు, నేరాల నియంత్రణ,ప్రజల భద్రత,లా అండ్ ఆర్డర్ దృష్ట్యా.. ప్రయోగాత్మకంగా ఆపరేషన్ గరుడ మొదలు పెట్టమని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ తెలియజేశారు.గంజాయి కి నియంత్రణ కు సంబందించి రాష్ట్ర ప్రభుత్వము తీసుకుంటున్న చర్యలలో భాగంగా.. గంజాయి కేసులలో ఉన్నటువంటి నేరస్తులపై నిరంతర నిఘా ఉంచి గంజాయి అనేది,పూర్తి స్థాయిలో నిర్మూలన చేయడంలో భాగంగా ప్రత్యేక నిఘాతో పాటు, గతంలో ఎన్‌డీపీఎస్ కేసుల్లో ఉన్న నేరస్థుల కదలికలను గమనిస్తూ ప్రత్యేక బృందం ఎప్పుడు ఉంటుందన్నారు.ఒకవేళ ఎవరైనా తిరిగి తమ నేర ప్రవృత్తిని మార్చుకోక మరల ఇలాంటి నేరాలు చేసినచో వారి పై పి ఐ టి, ఎన్ డి పి ఎస్ పి.డి.యాక్టు కేసు నమోదు చేసి,జైలుకు పంపడం



సాధారణ పి.డి.యాక్టు అమలు గంజాయి రవాణా, అమ్మకాలు వినియోగం జరుగకుండా కేసుల నమోదు తీసుకుంటున్న పటిష్టమైన చర్యలు, రామగుండం పోలీస్ కమీషనరేట్ లో.. షీ టీమ్ ద్వారా..



తీసుకుంటున్న రక్షణ చర్యలు,అవగాహనా కార్యక్రమాలు,డెకాయ్ ఆపరేషన్ లు నమోదు చేసిన కేసుల గురించి సి ఎం.కి, సీపీ వివరించారు.

# ప్రకృతి వైపరిత్యాల నుంచి పర్యావరణాన్ని పరిరక్షించుకుందం

## - హరిత మిత్ర అవార్డు గ్రహీత.



దైద వెంకన్న. మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 4,( నిజం న్యూస్)మనకి బాత్ కార్యక్రమంలో భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడి అమ్మ పేరు తో ఒక మొక్క నాటాలని పిలుపు మేరకు ఏప్రిల్ ఒకటి నుంచి ప్రజా హృదయం స్వచ్ఛంధ సేవా సంస్థ ఆద్వర్యంలో అమ్మ పేరుతో ఒక లక్ష మొక్కలు నాటాలని సంకల్పంలో భాగంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో యాదవ నగర్ కాలానికి చెందిని పి సి అశోక్ నాకు ఫోన్ చేసిన వెంటనే నైటు 10 గంటలకు ట్రాలి ఆటోలో 20 షో మొక్కలు తీసుకెళ్ళి పంపిణి చేశాను.వారు వారి అమ్మ పేరుతో మా ఇంటి లో మొక్కలునాటుతామనిఆన్నారు.ఇప్పటి వరకు అమ్మ పేరు తో 500 మొక్కలు నాటమని తెలిపారు. ఈ సందర్భంగా మొక్కల సంరక్షకులు దైద వెంకన్న మాట్లాడుతూ. అంతరించి పోతున్న జీవవైవిధ్యాన్ని సంసక్షించు కోవాల్సిన బాధ్యత మన అందరిపైన ఉందని. ఈ రోజు మనం ఒక భయంకరమైన వైపరిత్యాన్న చూశామని ఇలాంటి వైపరీత్యాల నుంచి రక్షించుకోవాలంటే అడవుల నరికివేత ఆపాలి. వన్య ప్రాణులను కాపాడాలి. నీటి వాయు కాలుష్యాన్ని తగ్గించాలి. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి.చేతి సంచులను వాడుకోవాలని ఆన్నారు.

# సంకపల్లి అశోక్ రెడ్డి ఇంట వైభవంగా అయ్యప్ప మహాపడి పూజ...





బయ్యారం:డిసెంబర్.04.(నిజం చెపుతాం )బయ్యారం మండలంలోని సంకపల్లి అశోక్ రెడ్డి నివాసంలో గురుస్వామి పెద్దినేని వెంకటేశ్వరరావు, ఆద్వర్యంలో అయ్యప్ప శరణు గోషతో మార్మోగింది.గురుస్వాములు,పూర్ణ స్వామి,శ్రీనివాస్ చారి అయ్యప్ప స్వాములు మంగళవారం రాత్రి 11 గంటలకు అయ్యప్ప స్వామి,పడిపూజ,పదునెట్టాంబది మహోత్సవం వైభవంగా జరిగింది.ప్రత్యేక వేదికపై గణపతి అయ్యప్ప సుబ్రమణ్య,వెంకటేశ్వర,దుర్గామాత ఉత్సవ మూర్తులకు అయ్యప్ప దేవాస్థాన అర్చకుడు మాధవన్ నంబూద్రిస్వామి, ప్రత్యేక పూజలను ఘణంగా నిర్వహించారు. అయ్యప్ప విగ్రహంనకు పంచామృత అభిషేకం నిర్వహించి, అర్చన,అష్టోత్తర శతావలి జరిపారు.పదునెట్టాంబడిపి ప్రత్యేక పూజలను నిర్వహించిన గురుస్వామి అయ్యప్ప స్వాములచే కర్పూర హారతులను అందించారు.ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములు చేసిన భజనలతో ఆ ప్రాంతం గీతాలు,దేవతా మూర్తుల పాటలతో మారు మోగింది.అయ్యప్ప స్వాములకు సివిల్ స్వాములకు అల్పాహారం అందించారు.అనంతరం అయ్యప్ప స్వాములకు తాంబూలాలు ఇచ్చి ఆనంద పరిచారు.అయ్యప్ప స్వాములు ఆంజనేయ మాల స్వాములు , భక్తులు పడిపూజ నిర్వహకులను కుటుంబ సభ్యులను అన్నధాత సుఖీభవ అంటూ దీవెనలు అందించారు. ఈ కార్యక్రమంలో వీరన్న,రాజేష్,జగదీశ్, వీరరెడ్డి,రవి,రామకృష్ణ రెడ్డి,తదితరులు పెద్ధ సంఖ్యలో పాల్గొన్నారు.

# సండ్ర ఉపేందర్ కుటుంబానికి పి ఆర్ టి యు సంఘం ఆర్ధిక సహాయం



బయ్యారం:డిసెంబర్. 04. నిజం చెపుతాం )పి ఆర్ టి యు టి ఎస్ సంఘం బయ్యారం మండల శాఖ ఆధ్వర్యంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సండ్ర ఉపేందర్ టీచర్ కుటుంబాన్ని పరామర్శించి 12 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని పి ఆర్ టి యు టి ఎస్ సంఘం బయ్యారం మండల అధ్యక్షులు మోహన్ నాయక్ ఆ కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమానికి కేవీస్ ఫౌండేషన్ చైర్మన్ అజ్మీర కోటేశ్వరరావు కూడా 2000 రూపాయలు అందించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షురాలు వై. గాయత్రి, మండల ఉపాధ్యక్షులు భూక్యా రవి, సునీత,ఎమ్మెల్సీ ఎలక్షన్ కోఆర్డినేటర్ జి. రామారావు, వెంకట్రావు, సుధాకర్, శ్రీ లక్ష్మీ, నరసింహారావు, అజ్మీర రవి, ఇస్లావత్ శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కొంగర సాంబయ్య



వరంగల్ ప్రతినిధి డిసెంబర్ 4 నిజం చెప్పుతా%శీ% వరంగల్ అయినవోలు మండలం గ్రామంలోని గాదే ఏలియా గత పది రోల క్రితం అనారోగ్యంతో చనిపోయిన సందర్భంగా అయిన కుటుంబాన్ని పరామర్శించిన సంగెం మండల బిఆర్ఎస్ యూత్ నాయకులు కొంగర సాంబయ్య గాదే ఏలియా కుటుంబాన్ని పరామర్శించి ప్రగడ సానుభూతి తెలియజేయడం జరిగింది. సాంబయ్య మాట్లాడుతూ బి ఆర్ ఎస్ కార్యకర్తలకు ఎలాంటి సమస్యలు వచ్చిన ఎలాంటి ఇబ్బంది వచ్చినా వెన్నంటే ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. గాదే చిన్ని గాదె అనిల్ గాదె అశోక్ గాదే భాస్కర్ గాదే జేమ్స్ గాదే సుమన్ అనిల్ భరత్ అజయ్ కొంగర స్వామి అనిల్ శంకరయ్య తదిరలు పాల్గొని మృతుని కుటుంబానికి పాల్గొని ప్రగడ ప్రానుభూతి తెలియజేశారు

# గోదావరిఖని: బీఆర్ఎస్ పార్టీ నిరసన దీక్షను భగ్నం చేసిన పోలీసులు




(నిజం చెపుతాం). రామగుండం డిసెంబర్ 4. గోదావరిఖని పట్టణం చౌరస్తా, భారత రాష్ట్ర సమితి కార్యాలయంలో.. చేపట్టిన నిరసన దీక్షను పోలీసులు భగ్నం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ... మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ దీక్షకు పిలుపునిచ్చారు. దీక్ష శిబిరానికి వస్తున్న ఆయనను పోలీసులు అడ్డగించి, అదుపులోకి తీసుకున్నారు. బలవంతంగా లాక్కొని, పోలీసు వాహనంలో ఎక్కించుకొని, పోలీస్ స్టేషన్ కు తరలించారు. దీనితో బీఆర్ఎస్ శ్రేణులు,నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ, వారి ప్రభుత్వం 6 గ్యారంటీలను ఏ ఒక్కటి నెరవేర్చనందుకు, రైతులను సరియైన టైములో ఆదుకోనందుకు, మహిళలకు, వితంతువులకు,వృద్ధులకు పెన్షన్ పెంచనందుకు, నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ నిరసనను పోలీసులు భగ్నం చేశారు.

# విద్యుత్ కార్మికుల సమస్యలను పరిష్కరిస్తాం

## -పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి



తొర్రూరు డిసెంబర్ 04 (నిజం చెప్పుతాం)విద్యుత్ కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు.బుధవారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని విద్యుత్ శాఖలో కాంగ్రెస్ అనుబంధ యూనియన్ ఐఎన్ టియుసి 327 తరపున నూతనంగా ఎన్నికైన డివిజన్ కమిటీ సభ్యులు పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని మర్యాదపూర్వక కలిసి విద్యుత్ కార్మికుల సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యుత్ కార్మికులు ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని సూచించారు. విద్యుత్ కార్మికుల సమస్యలను తప్పకుండా పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి 327 అసోసియేషన్ యూనియన్ అధ్యక్ష,కార్యదర్శులు కె.భోజాలు,ధరావత్ సికిందర్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ పి. నాగరాజు, కోశాధికారి రవికుమార్, వైస్ ప్రెసిడెంట్ పి. సైదులు,అడిషనల్ సెక్రటరీ ఎస్కే జహంగీర్, మచ్చ సతీష్,జె.శ్రీకాంత్ రెడ్డి, ముని ప్రసాద్, ఆఫీస్ సెక్రటరీ పి.సునీల్ కుమార్, జిల్లా నాయకులు గోవింద్, నరసయ్య, పసుపులేటి మధు, యాకుబ్ రెడ్డి, ఎల్ల స్వామి, డివిజన్ సభ్యులు వీరన్న, బిచ్చు,హరిప్రసాద్, శోభన్, శంకర్, కాజా, పాషా, ఉపేందర్, పవన్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాన్ని నిర్వహించిన జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ



చెన్నారావుపేట రిపోర్టర్ డిసెంబర్ 4(నిజం చెపుతాము ) చెన్నారావుపేట మండలం, కోనాపురం గ్రామంలో బుధవారం జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ ఉమ్మడి వరంగల్ జిల్లా మరియు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోష వ్యాధుల చికిత్స శిబిరాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి స్థానిక ఉప్పరపల్లి ప్రాథమిక పశు వైద్య కేంద్రం వైద్యధికారిని డా.బి.రాధిక, ప్రాథమిక పశు వైద్య కేంద్రం చెన్నారావుపేట్ అధికారి డా.జె.మంజిలాల్ హాజరయ్యారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ: ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేవలం ఆడదుడలు పుట్టే లింగ నిర్ధారణ చేసిన సెక్స్ సార్టెడ్ సేమెన్ జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ ద్వారా పశు వైద్యశాలల్లో మరియు గోపాల మిత్రులు వద్ద సార్టెడ్ సెమన్ అందుబాటులో ఉన్నదని తెలిపారు.ఈ యెక్క గొప్ప అవకాశాన్ని పాడి రైతు సోదరులు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ శిబిరానికి వచ్చిన 136 పాడి పశువులకు పరీక్షలు నిర్వహించారు. అలాగే గర్భకోశ వ్యాధులకు చికిత్సలు చేసి ఉచితంగా రైతులకు మందులు పంపిణీ చేశారు.ఈ శిబిరంనకు గోపాలమిత్ర సూపర్వైజర్ ఎండి.జహంగీర్, కల్లేపు.ప్రసాద్, ఎ.రమేష్, బి.లక్ష్మీనారాయణ, సిహెచ్.ప్రసాద్, బి.మధుకర్, కె.రాజకుమార్, కోనాపురం, కాలనీ తండా మరియు బాల్ నాయక్ తండ పాడి రైతులు పాల్గొన్నారు.

# పేద మధ్య తరగతి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ పార్టీ విఫలం

## - బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి

నర్సంపేట టౌన్ రిపోర్టర్ డిసెంబర్ 4(నిజం న్యూస్ )నర్సంపేట పట్టణంలోని వాసవి కళ్యాణ మండపంలో నర్సంపేటనియోజకవర్గం యాత్ర ప్రముఖ కట్ల రామచంద్రారెడ్డి అధ్యక్షతన ఏర్పాటుచేసిన కాంగ్రెస్ ఏడాది పాలన వైఫల్యాలపై ఛార్జ్ షీట్ విడుదల మరియు పత్రిక సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని చార్జ్ షీట్ ను విడుదల చేసిన బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ..అనంతరం రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ..ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని పత్రికా సమావేశం ముఖంగా డిమాండ్ చేశారు.ఎన్నికల ముందు ఇల్లు లేని నిరుపేదలకు గృహ నిర్మాణానికి ఇందిరమ్మ ఇల్లు పేరిట నాలుగు లక్షల రూపాయలు మంజూరు చేస్తా అని చెప్పారు కానీ ఇప్పటివరకు ఒక్క పైసా కూడా ఇవ్వలేదు కావున ఇప్పటికైనా మీరు రాహుల్ గాంధీ ఇందిరా గాంధీ సోనియా గాంధీ సంకర గాంధీ ఏ పేరు అయన పెట్టుకో కానీ ఇచ్చిన హామీ మాత్రం నెరవేర్చాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రంలో సపోటా మిర్చి పండించే ఏకైక ప్రాంతం నర్సంపేట నియోజకవర్గం కావున ఈ ప్రాంతంలో గత 40 సంవత్సరాల నుండి క్రితం నుండే కానాపురం మండలం అశోక్ నగర్ ప్రాంతంలో మిర్చి పరిశోధక కేంద్రం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిన ముగ్గురు ఎమ్మెల్యేలు మారిన ఆ హామీ ఎప్పటి వరకు నెరవేరలేదని తెలియజేశారు. నర్సంపేట లో ప్రభుత్వ మెడికల్ కళాశాల నిర్మాణానికై కేంద్ర ప్రభుత్వం జాతియ ఆరోగ్య మిషన్ ద్వారా 67 కోట్లపై చిలుకు నిధులను మంజూరు చేస్తే ఆ ప్రభుత్వం మెడికల్ కళాశాలకు కనీస సౌకర్యాలు కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం మరియు గౌరవ ప్రస్తుత శాసనసభ్యులు విఫలమైనారు అని తెలియజేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అయినా కూడా ఇప్పటివరకు తెలంగాణ ఎలాంటి అభివృద్ధిని నోచుకోలేదని తెలియజేశారు.మార్పు రావాలి కాంగ్రెస్ రావాలి అని ఓటు వేసి అధికారంలోకి తీసుకు వస్తే పరిపాలన చేయడంలో విఫలమై ఇప్పుడు కొత్తగా విజయోత్సవాలు జరుపుకోవడం సిగ్గుచేటు అని చెప్పారు.నీళ్లు నిధులు నియామకాల పేరుతో పోరాటాలు




చేసి ఆత్మ బలిదానాలు చేసి తెచ్చుకున్న తెలంగాణ దొరల పాలనలో పది సంవత్సరాలు ఇబ్బంది పడినవి అందరూ ఆలోచించి మార్పు రావాలని కాంగ్రెస్ కు ఓటు వేశారు కానీ ఇప్పుడు పరిస్థితి మాత్రం దొంగల పాలనల తయారైపోయింది అని తెలియజేశారు. నర్సంపేటలో కొన్ని సంవత్సరంల నుండి వెనుకబడిన ప్రాంతాలు అయినటువంటి శాంతినగర్, లెనిన్ నగర్, ఇందిరమ్మ కాలనీ, పాత నర్సంపేట, తెలంగాణ కాలనీ, వీటిని 11 సంవత్సరాల నుండి ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదు కనీసం వారి బాధలు చూసిన నాయకుడు లేదు ఇదేనా మార్పు రావడం అంటే అని డిమాండ్ చేశారు.అధికారంలోకి వచ్చి సంవత్సరమైనా కూడా ఇప్పటివరకు ఒక్క కొత్త రేషన్ కార్డును కూడా మంజూరు చేయలేదు. ఇదేనా ప్రజలు కోరుకున్న మార్పు అని డిమాండ్ చేశారు.ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం రావడం కోసం ఇచ్చిన రైతు భరోసా హామీని ఎలాంటి ఆంక్షలు లేకుండా వెంటనే అమలు చేయాలని రైతుల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.యువ సంకల్పం పేరిట ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లి మహాలక్ష్మి పేరిట మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అలాగే ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని చేయని యెడల ప్రజల పక్షాన భారతీయ జనతా పార్టీ నిలబడి ప్రభుత్వాన్ని మెడలు వంచి నిలదీస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నరసింహారాములు, నర్సంపేట కాంటెస్టెంట్ అభ్యర్థి కంభంపాటి పుల్లారావు, జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్ మరియు అజ్మీర శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి గుడిపూడి రాధాకృష్ణ, ఎస్టీ మోర్చ జిల్లా అధ్యక్షులు బానోత్ వీరన్న, జిల్లా అధికార ప్రతినిధి మల్యాల వినయ్, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పంజాల రాము, దళిత మోర్చా జిల్లా కో కన్వీనర్ కూనమల్ల పృధ్వీరాజ్, నియోజకవర్గ యాత్ర సహాప్రముఖ్ తడుక వినయ్, నర్సంపేట పట్టణ కౌన్సిలర్లు జుర్రు రాజు యాదవ్ మరియు బోడ గోల్యా నాయక్, జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, వివిధ మోర్చాల నాయకులు, సీనియర్ నాయకులు, మండల అధ్యక్షులు, మండల నాయకులు, యువ మోర్చ నాయకులు పార్టీ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు